Telanganasamajam.com

# తెలంగాణ సమాజం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్: ఎడిటర్ : పి. రమేష్ సంపుటి : 02 సంచిక : 247 27 ఆదివారం, అక్టోబర్ 2024 పేజీలు :08 వెల: రూ. 3.00



మిగతా 2 లో

## కొడంగల్ నుంచే

# రేవంత్ పతనం

### కాంగ్రెస్ నేతలు పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

### తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్,అక్టోబర్26(తెలంగాణ సమాజం):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత ఇలాఖాలో కాంగ్రెస్ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం పర్యటనలో ఉండగానే.. సొంత పార్టీకి చెందిన పలువురు నేతలు సీఎంకు షాకిచ్చారు. పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే కాంగ్రెస్ సర్కారుపై తిరుగుబాటు మొదలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.

# విద్యార్థులకు షూస్ పంపిణీ

### కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద అందచేత

### విద్యార్థులు కష్టపడి చదువుకోవాలన్న మంత్రిపొన్నం

**కరీంనగర్,అక్టోబర్26 (తెలంగాణ సమాజం):**



తెలంగాణలోని మోడల్ పాఠశాలల్లో 11 ఏళ్ల తర్వాత 19 వేల మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు, 35 వేల మందికి బదిలీలు చేపట్టామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో కలెక్టర్ పమేల సత్పతితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. అనంతరం గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థుల రోల్ ప్లేను అధికారులతో కలిసి మంత్రి పొన్నం వీక్షించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లాలో 23,000 మంది విద్యార్థులకు కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద షూస్ పంపిణీ చేశామన్నారు. రాష్ట్రంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద 25వేల పాఠశాలల్లో రూ.11 వేల కోట్లతో మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. శానిటైజేషన్ సిబ్బంది కోసం నిధులు, ఉచిత విద్యుత్, తాగునీటితోపాటు అన్ని గురుకులాలకు అ÷-దదెలు చెల్లించామన్నారు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు 14 భాషల్లో మాట్లాడేవారని గుర్తు చేశారు. విద్యార్థులు కూడా ఇంగ్లీష్, హిందీ ఇతర భాషలు నేర్చుకొని, కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉన్నత శిఖరాలకు అదిరోహించాలంటే విద్యార్థులు కష్టపడాలని సూచించారు. విద్యార్థులకు ఏమైనా ఇబ్బంది ఉంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు పొన్నం. కలెక్టర్ చొరవతో సీఎస్ ఆర్ ఫండ్‌తో షూస్ పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో 1098 మంది విద్యార్థులకు షూస్ పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్ జిల్లాలో 23 వేల మంది విద్యార్థులకు షూస్ పంపిణీ చేస్తామన్నారు.

# అవగాహన లేమితో క్యాన్సర్ మరణాలు

### మహిళల్లో బ్రెస్ట్క్యాన్సర్‌తో మహిళల మృత్యువాత

### ప్రాణనష్టాన్ని నివారించాల్సిన బాధ్య అందరిదీ

### తెలంగాణలో 50 నుంచి 60 వేల కేసులు నమోదు

### బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్నెస్ వాక్ లో మంత్రి దామోదర

**హైదరాబాద్,అక్టోబర్26(తెలంగాణ సమాజం):**



క్యాన్సర్ గురించి అవగాహన లేకపోవడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రజలకు అవగాహన కల్పించి, ప్రాణ నష్టాన్ని నివారించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఇండియాలో ఏటా 14 నుంచి 15 లక్షల కేసులు నమోదవుతుంటే, తెలంగాణలో 50నుంచి60 వేల కేసులు నమోదవుతున్నాయన్నారు.

# సన్నవడ్లకు రూ.500 బోనస్ వర్తింపు

### ధాన్యం సేకరణ కేంద్రాల ఏర్పాటు మెట్రో మార్గాల విస్తరణకు ఆమోదం ఉద్యోగులకు

### రెండు డిఎల చెల్లింపు ములుగులో గిరిజన వర్సిటీకి211 ఎకరాల భూమి

### గోషామహల్‌లో ఉస్మానియా నిర్మాణం పలు నిర్ణయాలకు కేబినేట్ ఆమోదం

**హైదరాబాద్,అక్టోబర్26(తెలంగాణ సమాజం):**

రాష్ట్రంలో రైతులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. సన్న వడ్లకు రూ.500 బోనస్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే ధాన్యం సేకరణకేంద్రాల ఏర్పాటకు మంత్రిమండలి ఆమోదించింది. అలాగే మెట్రో రైలు విస్తరణ ప్రాజెక్టులకు కూడా కేబినేట్ ఆమోదం తెలిపింది. నాగోల్, ఎల్‌బి ఆనగర్, హయత్‌నగర్,శంషాబాద్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఎన్నికల హామీలు సహా మేనిఫెస్టోపై చర్చించింది. ఇప్పటివరకూ వేసిన కేబినెట్ సబ్ కమిటీలు, వాటి నివేదికలపై చర్చించింది. ములుగు జిల్లాలో సమ్మక్క సారలమ్మ సెంట్రల్ వర్శిటీకి ఎకరానికి రూ.250 చొప్పున భూమిని కేటాయించాలని నిర్ణయించింది. అలాగే, మద్దూర్ మండల కేంద్రాన్ని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేయడానికి ఆమోదం తెలిపింది. హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిధి పెంపుపైనా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రేరాలో 54 ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీకి ఆదేశాలిచ్చింది. ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉస్మానియా ఆస్పత్రి పునఃనిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. దీపావళి పండుగ వేళ ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది.



మిగతా 2 లో

## పోలీసుల ఆందోళనల

# వెనక కుట్రలు

### పోలీస్ ఉన్నతాధికారుల అనుమానం

### ఆందోళనలుచేస్తేకఠినచర్యలు తప్పవు

### రాష్ట్ర డిజిపి జితేందర్ ప్రకటన విడుదల

**హైదరాబాద్,అక్టోబర్26(తెలంగాణ సమాజం):**

తెలంగాణ పోలీస్ బెటాలియన్లలో పనిచేసే కానిస్టేబుల్స్ చేస్తున్న ఆందోళనల పైన పోలీస్ శాఖ గుర్రుగా ఉంది. విధులను బహిష్కరించటం, రోడ్ల పైకి వచ్చి ఖాకీలే ఆందోళన చేయడం తీవ్రమైన క్రమశిక్షణ ఉల్లంఘనగా పోలీస్ శాఖ భావిస్తోంది.



మిగతా 2 లో

# సిఎం సోదరులు దండుపాళ్యం బ్యాచ్: కెటిఆర్

**హైదరాబాద్,అక్టోబర్26(తెలంగాణ సమాజం):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు తెలంగాణ పాలిట దండుపాళ్యం ముఠాలా మారారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. న్యాయవాది భూములకే సీఎం సోదరులు ఎసరు పెట్టినట్లు వార్తలు వచ్చాయని కేటీఆర్ తెలిపారు. బాధిత వ్యక్తి న్యాయం కోసం పోలీసుల వద్దకు వెళ్తే.. సీఎం సోదరులతో సెటిల్ చేసుకోమని చెబుతారా.. అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఉన్నది పోలీసులా రేవంత్ ప్రైవేట్ సైన్యమా న్యాయవాదికే న్యాయం దక్కకపోతే సామాన్యుల పరిస్థితి ఏంటని కేటీఆర్ ప్రశ్నించారు. ఓ వైపు రాష్ట్రంలో ఉన్న సోదరులకు తెలంగాణ ఆస్తులను దోచి పెడుతూ.. మరోవైపు అమెరికాలో తమ్ముడి కంపెనీతో 1000 కోట్ల ఒప్పందంతో ఏం సందేశం ఇస్తున్నట్లు..అని నిలదీశారు. రాకేష్ రెడ్డి తండ్రి సుదీర్ఘకాలం కాంగ్రెస్‌లో పని చేసినందుకు మీరు ఆ కుటుంబానికి ఇచ్చిన బహుమానం ఇదేనా.. అని కేటీఆర్ అడిగారు.





మిగతా 2 లో

# తెలంగాణలో ఎక్కడా మంచినీటి సమస్య రావద్దు

### స్వచ్ఛమైన మంచి నీటినే సరఫరా చేయండి

### మిషన్ భగీరథ నిర్వహణలో లోపాలు రాకూడదు

### అధికారులతో సమీక్షలో మంత్రి సీతక్క ఆదేశాలు

**హైదరాబాద్,అక్టోబర్26(తెలంగాణ సమాజం):**

తెలంగాణలో ఎక్కడా తాగునీటి సరఫరాలో సమస్య రానీయ కూడదని మంత్రి సీతక్క ఆదేశించారు. శుద్ధి చేసిన నీరే సరఫరా అయ్యేలా చూడాలని సూచించారు. కోట్లాదిమంది ప్రాణాలు మిషన్ భగీరథ సిబ్బంది చేతిలో ఉన్నాయని.. అందుకే అధికారులు అంతా బాధ్యతతో పనిచేయాలని మంత్రి సీతక్క అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

తెలంగాణ సమాజం

## సంపాదకీయం

# ఆర్థిక విధానాలను ఎన్‌డి పక్షాలు చర్చించాలి !

గత దశాబ్ద కాలంగా మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజల నడ్డి విరిచేలా చేస్తున్నాయి. ధరలు పెరగడం, పేదలు చితికి పోవడం అన్నది సమాంతరంగా సాగుతోంది. అయినా కిందిస్థాయిలో ఏం జరుగు తున్నదో తెలుసుకోలేక పోతున్నారు. కనీసం ఇప్పటికైనా ఎన్‌డిఎ పక్షాలు ఆలోచనచేయాలి. ప్రజలపై మోపుతున్నా భారాలను తగ్గించాలి. ధరల పెరుగుదలపై చర్చించాలి. మోడీ ఆర్థిక విధానాలను చర్చించాలి. లేకుంటే ఎన్‌డిఎ పక్షాలు కూడా ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదు. కేవలం కార్పోరేట్ శక్తులు బలపడుతున్న తీరు ప్రజలను కలచి వేస్తోంది. పేద,సామాన్య ప్రజలు ఎంతగా చితికి పోతున్నారో గమనించడం లేదు. జిఎస్టీ కారణంగా వస్తువుల ధరలు పెరిగితే ఎవరికి నష్టమో ఆలోచన చేయడం లేదు. దేనిని వదలకుండా జిఎస్టీ పరిధిలోకి తీసుకుని వచ్చినంత మాత్రాన, ప్రభుత్వ ఆదాయం పెరిగినంత మాత్రాన ఆర్థిక సంస్కరణలు భేషుగ్గా ఉన్నాయంటే ఎవరిని వంచించడానికి అన్నది బిజెపి పాలకులు ఆలోచన చేయాలి. ఎన్‌డిఎ భాసగ్వామ్య పక్షాలైన టిడిపి, జనసేన, ఇతర పార్టీలు కడా దీనిని విశ్లేషించాలి. తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్నచందంగా మోడీ ఉన్నారే తప్ప ఫలితాలను విశ్లేషించుకుని తప్పులను సరిదిద్దుకుందామన్న లక్ష్యాన్ని ప్రకటించడం లేదు. ప్రజల జీవన స్థితిగతులను పట్టించుకోవడం లేదు. ప్రధాని మోడీ కేవలం తాను అనుసరించిన ఆర్థిక విధానాలను ప్రజలు ఆమోదించారంటూ, చెప్పు కోవడం ఆత్మవంచన తప్ప మరోటి కాదు. కేవలం కాంగ్రెస్ ను, విపక్షాలను తిట్టిపోస్తూ రాజకీయం చేయడమే పాలన కాదు. పాలనలో కొత్త ఒరవడి సృష్టించాలి. ప్రజలకు మేలు జరిగేల సంస్కరణలు ఉండాలి. నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలి. ఆహరధాన్యాల ధరలు తగ్గాలి. ఎక్కడ తప్పిదం జరిగిందో పరిశీలన చేయాలి. ప్రజలకు గుజరాత్ మోడల్ అంటూ ప్రచారం చేసి, ప్రధాని పదవిని చేపట్టిన మోడీపై ప్రజలకు విశ్వాసం ఉంటే పరిస్థితులు ఇంత అధ్వాన్నంగా ఎందుకు ఉంటాయి. ప్రజల్లో నివురుగప్పిన అసంతృప్తిని గమనించి సర్దుకోకపోతే వాత తప్పదని మొన్నటి ఎన్నికల ఫలితాల ద్వారా ప్రజలు కొద్దిగా రుచి చూపారు. ఇటీవలి ఎన్నికల్లో ప్రధాని తన వ్యక్తిగత ప్రతిష్ఠను పణంగా పెట్టి ప్రచారం చేశారు. ప్రజల్లో గూడుకట్టుకున్న అసంతృప్తిని తొలగించలేకపోతున్నామని గమనించాలి. సంస్కరణలంటే ప్రజల జీవన ప్రమాణాలు మారాలని గుర్తుంచుకోవాలి. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత ధరలను, నేటి మార్కెట్ ధరలను ఎందుకు బేరీజు వేసుకోవడం లేదో ప్రధాని మోడీ ప్రజలకు సమాధానం చెప్పాలి. ఇంతకాలం కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉన్నా, గట్టిగా పోటీ పడలేకపోయినా ప్రజల ఆలోచనలు కాంగ్రెస్ వైపు మళ్లేలా చేసింది ప్రధాని మోడీ అని గుర్తించాలి. ఇకముందు కాంగ్రెస్ పార్టీ నుంచి గట్టి సవాలు ఎదురవుతుందని భావించాలి. దానికి కాంగ్రెస్ గొప్పతనం కాకుండా మోడీ అనుసరిస్తున్న పిడివాద సంస్కరణల ఫలితమని గుర్తించాలి. హర్యానాలో మళ్లీ అధికారం నిలబెట్టు కోవడం..బిజెపికి ప్రజలు వత్తాసు పలుకుతున్నారని అనుకోరాదు. కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తుందనడానికి కాశ్మీర్, హర్యానా ఫలితాలే ప్రత్యక్ష నిదర్శనం. తాము ప్రవచిస్తున్న సంస్కరణలు ఎక్కడ దారితప్పాయో గమనించాలి. పివి నరసింహారావు లాగా సంస్కరణలు ప్రజలకు ఎందుకు మేలు చేయలేకపోతున్నాయో పరిశీలన చేయాలి. ఇప్పటికైనా నోట్లరద్దు,జిఎస్టీ విపరిణామాలను విశ్లేషించుకోవాలి. విమర్శలను హెచ్చరికగా తీసుకుని ముందుకు సాగితే తప్ప మనలేమని మిత్రద్వయం గుర్తించి ప్రజలకు మేలుచేసే సంస్కరణలను అమలు చేయాలి. అప్పుడే బిజెపి తన అస్తిత్వాన్ని నిలుపుకోగలదు. ఇకపోతే అధికారంలోకి వస్తే సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మభ్య పెట్టిన మోడీ ఆ ఊసే ఎత్తడం లేదు. పదేళ్లు కావస్తోంది. స్వయం ఉపాధి పేరుతో నిరుద్యోగులను మభ్యపెడు తున్నారు. గత పదేళ్లలో.. కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా కార్మిక వ్యతిరేక విధానాలతో వేలాది పరిశ్రమలు మూతపడడానికి కారణం అయ్యారు.బిజెపి ప్రభుత్వ అనాలోచిత, ఏకపక్ష విధానాలు రోజురోజుకు ప్రమాదకరంగా మారుతున్నాయి. పెరుగుతున్న అధిక భారాలు, పన్నులు, నిరుద్యోగం, నూతన విద్యావిధానం, ప్రభుత్వ రంగసంస్థల ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, రాజ్యాంగ వ్యవస్థల్లో అనుచిత జోక్యం, రక్షణ రంగంలో ఉద్యోగాల కోతకు వ్యతిరేకంగా దేశ ప్రజలు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ కారణంగా కనీసం 6 కోట్ల మందికి ఉపాధి పోయిందని అంచనా. అన్ని సంస్థలను ప్రైవేటుకు అప్పగించే పనిలో మాత్రం వేగం పెంచారు. రైల్వేరంగాన్ని కార్పోరేట్ సంస్థలకు అప్పనంగా అప్పజెప్పుతున్నారు. విశాఖ ఉక్కును నష్టాల పేరుతో విదేశీ కంపెనీలకు అమ్మివేసే ప్రయత్నం చేస్తున్నారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక, దిగుబడిలేక ఎంతో మంది రైతులు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కరోనా వైరస్ కష్టకాలంలో ఉపాధి లేక వేలాదిమంది ఆకలితో అలమటించారు. ఆసుపత్రులకు డబ్బులు కట్టలేక ఆస్తులు అమ్ముకున్నారు. ఎందరో ప్రాణాలు కోల్పోయారు. అలాంటి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఆనాటి పరిస్థితులను చూసి చలించిన ఎందరో వారిని దగ్గరికి తీసి, వారి ఆకలిని తీర్చి వారిని వారి గమ్యస్థలాలకు చేర్చే ప్రయత్నం చేశాయి. కానీ ప్రభుత్వం మాత్రం వారిని గాలికొదిలేసింది. మహిళలపై అత్యాచారాలు ఎక్కువయ్యాయి. కొన్ని ప్రాంతీయ పార్టీలు కూడా బిజెపి విధానాలను వ్యతిరేకించకుండా అనుకూల రాజకీయాలు చేస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం దేశ విదేశీ కార్పొరేట్లకు వివిధ రకాల రాయితీలు, కానుకలు సమర్పిస్తూ వారిని మరింత సంపన్నవంతం చేయడం దారుణం. భారత రిజర్వు బ్యాంకు గణాంకాల ప్రకారం సగటున ఏడాదికి రెండు లక్షల కోట్ల రూపాయల రుణాలు సంపన్నులకు రద్దయ్యా యన్నది గుర్తించాలి. కార్పొరేట్లు తీసుకున్న రూ.4.5 లక్షల కోట్ల బ్యాంకు రుణాల్లో కేవలం రూ. 1.61 లక్షల కోట్లు మాత్రమే వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పేరుతో వసూలు చేశారు. అంటే బ్యాంకులు రూ.2.85 లక్షల కోట్లు కోల్పోయాయి. ఇలా బ్యాంకుల సొమ్ము కార్పొరేట్ల పాలు అవుతోంది. మోడీ ప్రభుత్వం వచ్చాక పరోక్ష పన్నులను, సెస్సులను పెంచి జనంపై భారాలు పెంచి, ప్రత్యక్ష పన్నుల్లో కార్పొరేట్లకు వివిధ రూపాల్లో రాయితీలు కల్పిస్తోంది. బడ్జెట్లో దాదాపు 8శాతం కార్పొరేట్ పన్ను రాయితీల ద్వారా వారికి లక్షల కోట్ల రూపాయల లబ్ది చేకూర్చింది. మరోవైపు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి వాటిని కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. ఇలా అన్ని విధాలుగా సంపన్నులకు ప్రజల సంపదను దోచిపెడుతున్న సర్కారు సామాన్య రైతులు, సాధారణ ప్రజలపట్ల మాత్రం కర్కశంగా వ్యవహరిస్తోంది. కరువు కాటకాల వలన, వరదలు, తుపాను వలన నష్టపోయి లేదా పంటకు న్యాయమైన ధర దక్కక తీవ్రంగా నష్టపోయిన కారణంగా బ్యాంకులో తీసుకున్న రుణం తిరిగి తీర్చలేని రైతుల నుండి మాత్రం ఎటువంటి మినహాయింపు లేకుండా వసూలు చేయాలని బ్యాంకులను సర్కారు ఆదేశిస్తుంది. ఈ పదేళ్లలోనే పది లక్షల కోట్ల రూపాయలకు పైగా కార్పొరేట్లకు మాఫీ చేస్తే ఆర్థిక క్రమశిక్షణ ఏమయినట్లో మోడీ సర్కారే చెప్పాలి.

# అవగాహన లేమితో క్యాన్సర్ మరణాలు

మొదటి పేజీ తరువాయి

ఎమ్ఎన్‌జీ ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన బ్రెస్ట్ క్యాన్సర్ అవేర్నెస్ వాక్ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ఎదుర్కోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయన్నారు. నాన్ కమ్యునికేబుల్ డిసీజ్‌లు అన్నింటిలోకెల్లా క్యాన్సర్ అత్యంత ప్రమాదకరమన్నారు. క్రమశిక్షణ లేని జీవన విధానం సహా అనేక కారణాలు ఈ వ్యాధి ప్రబలడానికి కారణమవుతున్నాయన్నారు. మహిళల్లో ఎక్కువగా బ్రెస్ట్ క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని.. మొత్తం ఉమెన్ క్యాన్సర్ బర్డ÷న్‌లో 14 శాతం బ్రెస్ట్ క్యాన్సర్ సంబంధిత కేసులే ఉంటున్నాయని డాక్టర్లు చెబుతున్నారని.. దీనిపై అవగాహన కల్పించి, స్క్రీనింగ్ చేస్తే ఎర్లీ స్టేజ్‌లో రోగ నిర్ధారణ చేయొచ్చని చెప్పారు. తద్వారా క్యాన్సర్‌ను పూర్తిగా నయం అయ్యేలా ట్రీట్‌మెంట్ అందించవచ్చన్నారు. ప్రతి మహిళా స్క్రీనింగ్ చేయించుకోవడానికి ముందుకు రావాలని కోరారు. ప్రభుత్వం ఉచితంగా స్క్రీనింగ్, ట్రీట్‌మెంట్ అందిస్తోందని తెలిపారు. ప్రతి గ్రామంలో మొబైల్ ల్యాబ్స్ ద్వారా ఉచితంగా స్క్రీనింగ్ చేయిస్తామన్నారు. 6 క్యాన్సర్ రీజినల్ సెంటర్స్ ఏర్పాటు చేయబోతున్నా మని.. ఈ సెంటర్లలో డాక్టర్లు, పూర్తి స్థాయిలో ఎక్విప్‌మెంట్ తీసుకొస్తామన్నారు. ఈ సెంటర్లు అన్నింటికీ ఎంఎన్‌జే హాస్పిటల్ హబ్‌గా ఉంటుందని వెల్లడించారు. క్యాన్సర్ ట్రీట్‌మెంట్ ఒక్కరోజులోనో, ఒక్క వారంలోనో అయ్యేది కాదని.. నెలలు, సంవత్సరాల తరబడి సాగుతుందన్నారు. పేషెంట్లకు ఫిజికల్, మెంటల్,÷నాన్షియల్ సపోర్ట్ చాలా అవసరమని.. దానికోసమే పాలియేటివ్ రిహాబిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. డయాబెటీస్ క్లినిక్స్ ఏర్పాటు చేయబోతున్నట్లు మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. కాగా.. క్యాన్సర్ వాక్ అనంతరం క్యాన్సర్ హాస్పిటల్‌లో మంత్రి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఏమ్ఎన్ జే క్యాన్సర్ ఆస్పత్రిలోని అన్ని విభాగాలను క్షేత్రస్థాయిలో స్వయంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ పరిశీలించారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో పాథలాజి ల్యాబ్స్, పెట్ స్కాన్, సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్, మెమ్మో గ్రామ్, పేషంట్ కేర్ పార్ట్స్, బోన్ స్కాన్, అల్ట్రా సౌండ్ విభాగాలతో పాటు పాలియేటివ్ కేర్ యూనిట్లను పరిశీలించారు. వాటి వినియోగంపై ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసులును అడిగి వివరాలు తెలుసుకున్నారు. రోజుకి ఎంత మంది క్యాన్సర్ రోగులు ఆస్పత్రికి వస్తున్నారు. వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు అనే విషయాన్ని డాక్టర్లు నర్సింగ్ సిబ్బందితో పాటు ఆసుపత్రి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. చికిత్సకు వచ్చిన రోగుల బాగోగులను, సమస్యలను కూడా మంత్రి దామోదర రాజనర్సింహ అడిగి తెలుసుకున్నారు.

# పోలీసుల ఆందోళనల వెనక కుట్రలు

మొదటి పేజీ తరువాయి

ఈ పరిణామాన్ని ఏమాత్రం లైట్ తీసుకోకూడదని పోలీసు శాఖ నిర్ణయించింది. పోలీసు శాఖలో పనిచేస్తూ జన జీవనానికి ఇబ్బంది కలిగేలా రోడ్లపై వచ్చి ఆందోళన చేస్తున్న పోలీసులపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలకు పోలీస్ శాఖ సిద్ధమైనట్లు సమాచారం. పోలీస్ బెటాలియన్ కానిస్టేబుల్స్‌కు సెలవుల విషయంలో పాత పద్ధతిని అనుసరిస్తామని ఇప్పటికే చెప్పినప్పటికీ ఉద్దేశపూర్వకంగా ఆందోళన చేస్తున్నారని పోలీస్ శాఖ ఆగ్రహంగా ఉంది. ఈ క్రమంలో బాధ్యులపై తీవ్రమైన చర్యలకు పోలీస్ శాఖ సిద్ధమైంది. శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా నిరసనలకు దిగిన కొంతమందిని పోలీస్ శాఖ ఇప్పటికే గుర్తించింది. కానిస్టేబుళ్ల ఆందోళన వెనుక ప్రభుత్వం అంటే గిట్టని కొన్ని రాజకీయ శక్తుల హస్తముందని పోలీస్ శాఖ అనుమానిస్తోంది. ఈ క్రమంలో బెటాలియన్ కానిస్టేబుళ్లు చేస్తున్న ఆందోళనపై తెలంగాణ డీజీపీ జితేందర్ తీవ్రంగా స్పందించారు. క్రమక్షశిణతో కూడిన ఫోర్స్‌లో ఉంటూ ఆందోళనలు చేయడం సరికాదన్నారు. ఒకే పోలీసు విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెటాలియన్ పోలీసులు ఆందోళనకు దిగారు. నిరసన కార్యక్రమాల్లో కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో డీజీపీ జితేందర్ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. సెలవులపై పాత పద్ధతే అమలు చేస్తామని చెప్పినప్పటికీ మళ్లీ ఆందోళనలకు దిగడం సరికాదన్నారు. ఆందోళనల వెనుక ప్రభుత్వ వ్యతిరేక శక్తులు ఉన్నాయనే అనుమానం ఉందన్నారు. ఆందోళనలు చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. మన దగ్గర ఉన్న రిక్రూట్‌మెంట్ వ్యవస్థను అన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని ప్రకటనలో పేర్కొన్నారు.

# కొడంగల్ నుంచే రేవంత్ పతనం

మొదటి పేజీ తరువాయి

కొడంగల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ దయాకర్ రెడ్డితోపాటు.. బీఎస్పీ తరపున అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన నర్మద బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. దాదాపు వంద మంది కాంగ్రెస్ కార్యకర్తలు కూడా కారెక్కారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కాంగ్రెస్ మాజీ ఎంపీపీ, బీఎస్పీ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నర్మదా, పలువురు కాంగ్రెస్ నాయకులు కారెక్కారు. వీరందరికి కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించే దిశగా పని చేస్తామని నేతలు పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి మోసం చేశారని వారు ధ్వజమెత్తారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని రేవంత్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకిం చారని, అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేశారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికను పక్కన పెట్టారని.. కేవలం కమిషన్ల కోసం కొడంగల్ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును చేపట్టారని ఆరోపించారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు పలు వర్గాల ఆందోళనలు, ధర్నాలతో తెలంగాణ అట్టుడుకుతోందని, మంత్రులు మాత్రం విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని మండిపడ్డారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని వ్యాఖ్యానించారు. పదేళ్ల ప్రగతిపథంలో పరుగులు పెట్టిన తెలంగాణ రాష్ట్ర ఆదాయం తగ్గుతోందని, కాంగ్రెస్ నేతల ఆదాయం మాత్రం పెరుగుతోందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా కలిసికట్టుగా పనిచేసి కొడంగల్‌లో కాంగ్రెస్‌ను ఓడించాలని నేతలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఫార్మా సిటీని తీవ్రంగా వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కొడంగల్‌లోనే ఫార్మా కంపెనీ ఏర్పాటుకు రంగం సిద్ధం చేయడంతో స్థానిక ప్రజలు తరిమికొట్టే పరిస్థితి ఏర్పడిందని గుర్తుచేశారు. పాలమూరు ? రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా కొడంగల్ నియోజకవర్గాన్ని తక్కువ ఖర్చుతో సస్యశ్యామలం చేసే ప్రణాళికలు పక్కనపెట్టి, కేవలం కమిషన్ల కోసం కొడంగల్ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టారని మండిపడ్డారు. మొన్నటిదాకా రేవంత్ రెడ్డి తిట్టిపోసిన మెగా ఇంజనీరింగ్ కంపెనీకి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన రాఘవ కంపెనీకి కాంట్రాక్టు కట్టబెట్టడం వెనక ఉన్న మతలబు ఏంటో అర్థం చేసుకోవాలన్నారు. ధర్నాలు, రాస్తారోకోలతో తెలంగాణ అట్టడుకుతుంటే? మంత్రులు విహార యాత్రల్లో ఎంజాయ్ చేస్తున్నారని దుయ్యబట్టారు. చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ హెలికాప్టర్ ఇతర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో తరిస్తోందని, ఇది అధికార దుర్వినియోగం కాకపోతే మరేంటని ప్రశ్నించారు.

# సన్నవడ్లకు రూ.500 బోనస్ వర్తింపు

మొదటి పేజీ తరువాయి

పెండింగ్‌లో ఉన్న రెండు డీఏల విడుదలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఒక డీఏ వచ్చే నెల వేతనంతో.. మరో డీఏ మార్చిలో ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించింది. పండుగ వేళ పెండింగ్‌లో ఉన్న రెండు డీఏ విడుదలకు ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డీఏల విడుదలతో పాటు ఈ భేటీలో కేబినెట్ మరికొన్ని కీలక నిర్ణయాలకు ఆమోద ముద్ర వేసింది. ములుగులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీకి ఎకరా రూ.250 చొప్పున 211 ఎకరాల భూమి కేటాయింపు, ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణానికి గోషామహల్ పోలీస్ గ్రౌండ్స్ భూమి బదలాయింపుకు మంత్రి మండలి ఒకే చెప్పింది. దీంతో పాటుగా.. ఏటూరు నాగారాన్ని రెవెన్యూ డివిజన్ చేస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది. దీంతో ఏటూర్ నాగారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు బాణా సంచాలు కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు. ఇదిలా వుంటే అటు, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి తట్టుకోలేక కొందరు కావాలనే విష ప్రచారం చేస్తున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి మండిపడ్డారు. నరెడ్కో నిర్వహిస్తోన్న ప్రాపర్టీ షోను శనివారం ఆయన సందర్శించారు. మూసీ నిర్వాసితులకు అద్భుతమైన జీవితాన్ని ఇవ్వాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. నిర్వాసితులకు వారు ఉండే చోట అద్భుతమైన టవర్స్ నిర్మించి.. వారి పిల్లలకు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని తెలిపారు. మూసీ నిర్వాసిత మహిళలతో పాటు నగరంలోని డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తామన్నారు. మరోవైపు, స్థిరాస్తి వ్యాపారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బ్యాంకర్లతో చర్చించి వారికి రుణాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. హైడ్రాపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణలో ఎక్కడా మంచినీటి సమస్య రావద్దు

మొదటి పేజీ తరువాయి

గత వేసవికాలంలో నీటి ఎద్దడి ఉన్నా ఎలాంటి సమస్య లేకుండా తాగునీటిని అందించామని స్పష్టం చేశారు. 13456 మంచినీటి సహాయకులకు శిక్షణ ఇచ్చామని గుర్తుచేశారు. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్‌ను త్వరలో అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఎర్ర మంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో జిల్లాల వారీగా అధికారులతో మంత్రి సీతక్క శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా గ్రామీణ మంచి నీటి సరఫరా వ్యవస్థ పనితీరుపై సమీక్షించారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు. సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... రిజర్వాయర్లలో సరిపోయినంత నీటి నిల్వలు ఉన్నాయని.. వాటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. లోకల్ సోర్స్‌ల మీద దృష్టి పెట్టాలని అన్నారు. ప్రతి ఐదు, ఆరు నియోజకవర్గాలను ఒక యూనిట్‌గా ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. చాలా గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు వస్తున్నా ప్రజలు బోర్లు వేయించాలని, ఆర్వో ఎ÷-లాంట్లు ఏర్పాటు చేయాలని కోరారు. మిషన్ భగీరథపై వేల కోట్లు ఖర్చుపెట్టిన తర్వాత బోర్ల మీద, ఆర్వో ప్లాంట్ల మీద ప్రజలు డిపెండ్ అవుతున్నారని అన్నారు. ఆ విధానం పోయేలా మిషన్ భగీరథ సిబ్బంది పని చేయాలి. మిషన్ భగీరథ నీళ్లపై ప్రజలకు నమ్మకం కలిగించాలి. ప్రతి గృహానికి నల్లా నీరు అందేలా చర్యలు చేపట్టాలి. మిషన్ భగీరథ ట్యాంకులను తరచూ శుభ్ర పరచాలి. మిషన్ భగీరథ పైప్ లైన్ల లీకేజీని అరికట్టాలి. తాగునీటి సరఫరాపై అన్ని గ్రామాల నుంచి నెలవారీగా నివేదికలు తెప్పించండి.నీటి సరఫరాలో సమస్య తలెత్తుతున్న ఉట్నూర్ వంటి ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని డిప్యూట్ చేయండి. క్షేత్రస్థాయిలో ఏ చిన్న సమస్య తలెత్తినా పై అధికారులకు సమాచారం ఇవ్వాలి. ఏ నెలలో ఏ పని చేయాలో క్యాలెండర్‌ను రూపొందించు కోవాలి. ప్రతి ఏఈ చేతిలో యాక్షన్ ఎ÷-లాన్ ఉండాలి. ఆయా గ్రామాల్లో ఏదన్నా సమస్యతో మిషన్ భగీరథ నీరు రాకపోతే ప్రత్యామ్నాయం చేసుకోవాలి. మోటు పాట్లు సవరించుకొని పనితనాన్ని మెరుగుపరుచు కోవాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## మహారాష్ట్ర,జార్ఖండ్‌ఎన్నికలకు దూరం

# ఆప్ అధినేత కేజ్రీవాల్ నిర్ణయం

న్యూఢిల్లీ,అక్టోబర్26

(తెలంగాణ సమాజం):

హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి ఖాతా తెరవడంలో విఫలమైన ఆమ్ ఆద్మీ పార్టీ మహారాష్ట్ర ఎన్నికల విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయించిందని ఆ పార్టీ నేత సంజయ్ సింగ్ తెలిపారు. మహా వికాస్ అఘాడీ కూటమిలోని పార్టీలకు మద్దతుగా తమ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని చెప్పారు. మహారాష్ట్రతో పాటు ఝార్ఖండ్ విషయంలోనూ ఆమ్ ఆద్మీ పార్టీ ఇదే వైఖరి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. హేమంత్ సోరెన్‌కు మద్దతుగా ఝార్ఖండ్ ముక్తి మోర్చాకు కేజ్రీవాల్ ప్రచారం చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. మహారాష్ట్రలోని 288 స్థానాలకు నవంబర్ 20న పోలింగ్ జరనుండగా.. ఝార్ఖండ్‌లో 13, 20 తేదీల్లో రెండు విడతలుగా ఎన్నికలు జరగనున్నాయి. 23న ఫలితాలు వెలువడనున్నాయి. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి పోటీగా విపక్ష పార్టీలన్నీ ఇండియా కూటమి స్థాపించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా లోక్‌సభ ఎన్నికల్లో దిల్లీ, గుజరాత్, హరియాణా రాష్ట్రాల్లో కాంగ్రెస్‌తో కలిసి ఆప్ పోటీ చేసింది. ఒక్క పంజాబ్‌లో మాత్రం ఒంటరిగా బరిలోకి దిగింది. ఇటీవల జరిగిన హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం సొంతంగా పోటీ చేసి ఖాతా తెరవడంలో విఫలమైంది. తాజాగా మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి దూరంగా నిలిచింది.

# పీఎం విశ్వకర్మ యోజన పథకం కింద...... 37 మంది ఎంపిక పెద్ద దర్పల్లి

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 27**

మహబూబ్నగర్ జిల్లా హన్వాడ మండలం పెద్దదర్పల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి పథకాలను ప్రతి కుటుంబానికి ప్రతి గడపకు చేరే విధంగా పనిచేయాలని, పాలమూరు ఎంపీ శ్రీమతి డీకే అరుణమ్మ గారి సూచన మేరకు, బిజెపి మండల నాయకుడు రఘురాం గౌడ్ ఈరోజు పెద్దపల్లి గ్రామంలో మహిళలకు మహిళా సంఘాల సభ్యులకు, భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు బడుగు బలహీన వర్గాల కోసం యువత మరియు చేతి వృత్తులు, మహిళలు, రైతులు అన్ని వర్గాల కోసం తీసుకొచ్చినటువంటి విశ్వకర్మ మొదలగు పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ అప్లై చేసుకుని లబ్ధి పొందగలరని వారికి అవగాహన కల్పించడం జరిగిది. పెద్దదర్పల్లి గ్రామంలో మొదటి విడతగా పీఎం విశ్వకర్మ యువజన పథకం కింద అప్లై చేసిన వారిలో 37 మందిని ఎంపిక చేయడం జరిగింది.



# ఐడిఓసి - జిల్లా కలెక్టర్ కార్యాలయం దిశ సమావేశం!!

## ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ఏ స్కీం వచ్చిన సమాచారం ఇవ్వాలి

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )అక్టోబర్ 27**


రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు చెందిన ఏ పథకం వచ్చినా స్థానిక ఎమ్మెల్యే మరియు ఎంపి లకు తప్పకుండా సమాచారం ఇవ్వాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. మహబూబ్ నగర్ ఐడిఓసి లో మహబూబ్ నగర్ ఎంపీ శ్రీమతి డి కె అరుణ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా వచ్చే ఎలాంటి పథకాలకు శంకుస్థాపన కార్యక్రమంలో చేస్తున్నా, విధిగా సమాచారం అందించాలని ఆయన స్పష్టం చేశారు. ఏదో మా ప్రచారం కోసం మేము చెప్పడం లేదని, ప్రభుత్వం ఇచ్చే స్కీం లు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి ప్రభుత్వ పథకాలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కోసం స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలకు తెలియజేయాలని వారు సూచించారు. రాష్ట్రంలో ఉన్న 65 ఐటిఐ కళాశాల లను రాష్ట్ర ప్రభుత్వం ఎటిసి లుగా అప్ గ్రేడ్ చేసి హైదరాబాద్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు శంకుస్థాపన చేసి ప్రారంభించారని, ఇక్కడ మహబూబ్ నగర్ లో ఎటిసి గా అప్ గ్రేడ్ అయిన ఐటిఐ కళాశాల ను నేను వెళ్లి చూసిన రోజు కేవలం 9 మాత్రమే అప్లికేషన్స్ వచ్చాయని, నిన్న రాష్ట్ర ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు ఎటిసి సెంటర్ కోసం శంకుస్థాపన చేస్తే వెంటనే 120 అప్లికేషన్స్ వచ్చాయని ఆయన తెలిపారు. అందుకే మనకు వచ్చిన ఏ స్కీం అయినా అది కేంద్రం నుంచి కాని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కాని వచ్చిన వెంటనే మా దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ముద్రా లోన్లు ఎందుకు సరిగ్గా ఇవ్వడం లేదు అని ఆయన ప్రశ్నించారు. ముద్రా స్కీం యొక్క ముఖ్య ఉద్దేశ్యం పూర్తిగా పక్కదారి పడుతున్నాయి అని ఆయన మండిపడ్డారు. ఈ స్కీం పేద మధ్యతరగతి మహిళలకు, వీధి వ్యాపారుల కు ఎలాంటి ఆధారం లేని వారికోసమే ముద్రా స్కీం ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి మరి బ్యాంకు లు ఎందుకు ఈ స్కీం ను విస్మరిస్తున్నారని, మహబూబ్ నగర్ లో ఎంతమందికి ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయ, రేషన్ షాపులు, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, ఇరిగేషన్, ఫారెస్ట్ , కోఆపరేటివ్, బ్యాంకు మరియు ఇతర అన్ని శాఖల పైన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు, మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి) అక్టోబర్ 26**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం వెంగంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు చక్రు శనివారం ఉదయం 2:30 గంటలకు అకస్మాత్తుగా మరణించడంపట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేస్తూ, వారి పార్థివ దేహాన్ని సందర్శించి, నివాళులు అర్పించి, వారి ఆత్మకి శాంతిచేకూరాలని, చక్రు కుటుంబానికి ఎల్లవేళలా అండదండగ ఉంటామని వారి కుటుంబసభ్యులని ఓదారుస్తూ తమ వంతు సహాయంగా 20000/-అక్షరాల ఇరవై వేల రూపాయలను అందించడం జరిగింది, ఈ సందర్భంలో సహాయం చేసిన వారిలో గ్రామ పెద్దలు కుందూరు శోభన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కట్ల భవానివిష్ణు,ఉపసర్పంచ్ బొమ్మగాని దుర్గయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు సూర్యనారాయణ, చిన్న ఎల్లాపురం ఎంపీటీసీ బోడ కవితా భాస్కర్, చిన్నఎల్లాపురం మాజీ సర్పంచ్ జరుపుల ఈర్యనాయక్, గ్రామ కాంగ్రెస్ నాయకులు ధాటిరెడ్డి రాఘవరెడ్డి,నానబాల సాయిలు, ఎర్రబోతుల యాదగిరి,కట్ల వెంకట్ రెడ్డి,గందం వెంకన్న,గుగులోతు రమేష్, పిట్టల శ్రీనివాస్, నానబాల కుమార్ (లింగయ్య), పిట్టల నరసయ్య,తోగరి రామారావు, కందుకూరి వీరాచారి,మల్యాల అబ్బయ్య,గంద్రకోటి మల్లేష్,గంద్రకోట కుమార్ (ఆర్మీ)పిట్టల సాంబయ్య (ఆర్మీ),బొడ్డు సంతోష్,పత్రి రమేష్,పత్రి కుమార్, మేకల రమేష్,అంగోత్ భద్రు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు,నర్సయ్య,ఉపాధ్యాయులు రాజు, గ్రామ యువకులు కట్ల వంశీ,మడిపల్లి వినీత్, గుగులోతు సుక్యరాజు,గుగులోతు ఈర్యరాజు, గంద్రకోట రాజు, బొమ్మగాని రాజేష్(ఆర్మీ)తదితరులు పాల్గొన్నారు



# బి ఆర్ఎస్ నేతలవి అసత్య ఆరోపణలు

## డిసిసి శంకర్ నాయక్ కి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్. పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్.

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 26.**

గత పది సంవత్సరాలలో బి ఆర్ఎస్ 7 లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్రాన్ని లూటీ చేశారని అలాగే నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను పట్టా భూములను కబ్జాలు చేసి ఏమీ తెలియనట్టు నటిస్తున్నారని మండల పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ ఆరోపించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మీద డిసిసి శంకర్ నాయక్ ఎమ్మెల్యే బిఎల్ఆర్ పై నియోజకవర్గం బి ఆర్ఎస్ నేతలు చేసిన అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నామని వెంటనే క్షమాపణ చెప్పాలనిశనివారం జరిగిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి కందుల నరసింహారెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి పై నోటికొచ్చినట్లు మాట్లాడిన గాదరి కిషోర్ వ్యాఖ్యలను ఖండిస్తూ నల్లగొండ మంత్రి క్యాంప్ ఆఫీసులో మాట్లాడిన డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ పై మిర్యాలగూడ టిఆర్ఎస్ నాయకులు కావాలని ఒక బడుగు బలహీన వర్గాల నాయకుడైన శంకర్ నాయక్ పై చేసినటువంటి వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాల కాలంలో అధికార టీఆర్ఎస్ పార్టీని అడ్డం పెట్టుకొని ఎక్కడికక్కడ కనపడదల్లా ఫారెస్ట్ భూములను ప్రభుత్వ భూములను కబ్జా చేసినటువంటి బి ఆర్ఎస్ నాయకులు వారి కబ్జా భూములు ఎక్కడ పోతాయని భయపడి నీతి నిజాయితీగా ఉన్న ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ ప్రజా పాలన కోసం పనిచేస్తున్న డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని హెచ్చరించారు. టిఆర్ఎస్ నాయకులు అక్రమాలకు అవినీతికి పాల్పడుతున్నారని చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలు చెప్పుతో కొట్టిన మాదిరిగా ఓటుతో బుద్ధి చెప్పి ఇంట్లో కూర్చోబెట్టిన కూడా ఇంకా సిగ్గు రాలేదా అని ప్రశ్నించారు. ఇదే విధంగా టిఆర్ఎస్ నాయకులు ఓడిపోయిన బాధలో కాంగ్రెస్ నాయకుల జోలికొస్తే రేపు జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా ప్రజలు మీకు సరైన రీతిలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పార్టీలకతీతంగా ఎవ్వరూ ప్రభుత్వ భూమిని కబ్జా చేసినా ఎవరు ఫారెస్ట్ భూమిని కబ్జా చేసిన ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని అన్నారు. బహిరంగంగా చెప్తుంటే అక్రమాలకు అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్ నాయకులు మాత్రం వారి కబ్జా భూములు ఎక్కడ పోతాయి అని భయపడి జీర్ణించుకోలేక చిల్లర మాటలు మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులు అందరికీ ఒకటే హెచ్చరిస్తా ఉన్నాం త్వరలోనే మీ అవినీతి చిట్టా బయటకు పెట్టి కబ్జా భూములను ప్రభుత్వం తీసుకునే విధంగా న్యాయపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పగిడి జీడయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు కొమ్ము దాసు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సందాల శంబయ్య మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ ఖాదర్ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు ఎస్కే గాలిబు,యూత్ కాంగ్రెస్ నాయకులు గాలి రవీందర్ రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# గూడూరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా పెసరి శివ

**తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి) అక్టోబర్ 26**



లిగూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి ప్రత్యేక సమావేశము ఏర్పాటు చేసి గూడూరు మండల కేంద్రానికి చెందిన పెసరి శివను గూడూరు బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందచేయగా అట్టి కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్, బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొనడము జరిగింది. అనంతరం పెసరి శివ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు సహకరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి కి ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ కి, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ కి, జిల్లా నాయకులు ఏపూరి రవీందర్ రెడ్డి కి, సొసైటీ చైర్మన్ చల్లా లింగా రెడ్డి కి, మాధవపెద్ది అమరేందర్ రెడ్డి కి, యాకుబ్ పాష కి, వేం శ్రీనివాస్ రెడ్డి గూడూరు మాజీ ఎంపీపీ శ్రీ నూనావత్ రమేష్ నాయక్ కి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ మరియు గూడూరు, కేసముద్రం, ఇనుగూర్తి బ్లాక్ కాంగ్రెస్, మరియు మండల నాయకులు కన్నెబోయిన వెంకన్న, కోరే కుమారస్వామి, కుండే కిషన్, గోపగాని యాదగిరి, హెచ్చు శివకృష్ణ, మండల మల్లేష్, నూనావత్ విజయ్ మరియు మండల సీనియర్ నాయకులకు, సహకరించిన పార్టీ పెద్దలకు పత్రికపరంగా పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేస్తూ నాపై ఉంచిన ఈ బాధ్యతను తూ చా తప్పకుండా నిర్వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియ జేశారు.



# పాలేరుబిజెపి అసెంబ్లీసభ్యత్వ సమావేశంలో కన్వీనర్ మేకసంతోష్ ఆధ్వర్యంలో

## స్టేట్.ఎలక్షన్. కోఆర్డినేసన్ కమిటీ మెంబర్ తాండ్ర వినోద్ రావు కిషన్ మోర్చారాష్ట్రఅధ్యక్షులుకొండపల్లి శ్రీధర్ రెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి





**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 26**

పాలేరు,బీజేపీ పాలేరు అసెంబ్లీ సభ్యత్వ సమీక్ష సమావేశం అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో జరిగినది. ఈ కార్యక్రమానికి బిజెపి స్టేట్ లోకల్ బాడీ ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటీ మెంబర్ వినోద్ రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, పాలేరు అసెంబ్లీ సభ్యత్వ ఇంచార్జ్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పాల్గొన్నారు. పాలేరు అసెంబ్లీ సభ్యత్వ సమీక్ష సమావేశం ఈరోజు స్థానిక కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ లోకల్ బాడీ ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటీ మెంబర్ తాండ్ర వినోద్ రావు, మరియు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, పాలేరు అసెంబ్లీ సభ్యత్వం ఇన్చార్జి బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో అసెంబ్లీలోని మండల అధ్యక్షులు వివిధ మోర్చాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాంద్ర వినోద్ రావు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం పాలేరు అసెంబ్లీ పరిధిలోని ప్రతి బూతులో కూడా ప్రతి కార్యకర్త వ్యక్తిగతంగా సభ్యత్వాలు చేయాలని రాబోయే రెండు మూడు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికల రాబోతున్నాయని ప్రతి కార్యకర్త కూడా ఎన్నికల దృష్ట్యా సభ్యత్వాలు చేయాలని ప్రతి బూతులో బిజెపి క్రియాశీలక కార్యకర్తల సంఖ్యను పెంచాలని, ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని చెప్పారు. కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పాలేరు అసెంబ్లీలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువ మంది వార్డ్ మెంబెర్స్, సర్పంచులను గెలిపించుకోవాలని అదేవిదంగా ప్రతి ఒక్కరూ కూడా పని చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. పాలేరు సభ్యత్వం ఇంచార్జ్ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో పార్టీ పటిష్టత పెంచాలనీ, సభ్యత్వాలు ఎక్కువ సంఖ్యలో నమోదు చేయాలని ప్రతి కార్యకర్త వ్యక్తిగతంగా తమ సొంత బూతుల్లో రాష్ట్ర పార్టీ నిర్ణయించిన దాని ప్రకారం సభ్యత్వాలు చేయించాలని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, నున్న రవికుమార్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోటమార్థి సుదర్శన్, మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయ రెడ్డి, మండల అధ్యక్షులు మల్లారెడ్డి, ప్రసాద్, సుధాకర్, మరియు మండల, జిల్లా నాయకులు పాల్గొన్నారు

# ప్రజా అభిప్రాయ అవగాహన సేకరణ పై జిల్లా వెనకబడిన తరగతుల అధికారిని జి జ్యోతి సమీక్ష





**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 26**

ప్రజాభిప్రాయ సేకరణపై అవగాహన కల్పన.జిల్లా వెనుకబడినతరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతిస్థానికసంస్థలలోవెనుకబాటుతనంపై నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం పట్ల అవగాహన కల్పిస్తున్నామని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి తెలిపారు.శనివారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి కలెక్టరేట్ లోని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ కార్యాలయంలో జిల్లాలో ఉన్నటువంటి బి.సి.,ఎం.బి.సి. కుల సంఘ నాయకులకు అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థలలో వెనుకబాటుతనం యొక్క స్వభావం, ప్రభావాన్ని సమకాలీన, క్షుణ్ణమైన, అనుభవపూర్వక విచారణను నిర్వహించడానికి ప్రత్యేక బి.సి. కమీషన్ ఏర్పాటు చేశారని తెలిపారు.బీసీ కమిషన్ చే నవంబర్ 5 న ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వర్గం వారు వారి అభిప్రాయాలు, సమస్యలను ఆరు సెట్లలో వెరిఫికేషన్ అఫిడవిట్ తో పాటుగా (రూ.20/- నాన్-జ్యుడీషియల్ స్టాంపు పేపరుపై) తెలుగు లేదా ఆంగ్లం, ఏదైనా భాషలో తెలంగాణ వెనుకబడిన తరగతుల కమీషన్ వారికి అందజేయాలని తెలిపారు.ఈ అవగాహన సమావేశంలో బీసీ సంఘ నాయకులు మామిడి వేంకటేశ్వర్లు, వీరమల్ల ఊర్మిళ, మరళా లింగయ్య గౌడ్, పెళ్లూరి విజయ్ కుమార్, పెరుగు వెంకటరమణ యాదవ్, గద్దె వెంకటరామయ్య, ఆకుల గాంధీ, పల్లెపు సోమరాజు, షేక్ షకీనా, డా. కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు

# డిప్యూటీ సీఎం పర్యటన కు పకడ్బందీగా ఏర్పాట్లు

# జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





### కలెక్టరేట్.బస్.స్టాప్,ఇందిరామహిళా శక్తిక్యాంటీన్,ఫీడింగ్రూమ్,ఎస్.బి.ఐ. బ్యాంకు, భోజనశాలను ఆదివారం ప్రారంభించనున్న డిప్యూటీ సీఎం

### డిప్యూటీ సిఎం పర్యటనఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్ 26**

ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కు ఆదివారం ఉదయం పలు ప్రారభోత్సవాలకు డిప్యూటీ సీఎం రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు పక్కాగా జరగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కలెక్టరేట్ లో డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న బస్ స్టాప్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, ఫీడింగ్ రూమ్, ఎస్.బి.ఐ. బ్యాంకు, భోజనశాలలను పరిశీలించారు. బస్ స్టాప్ పరిశీలన అనంతరం అక్కడ ఉన్న ప్రజలతో కలెక్టర్ ముచ్చటించారు. జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన పని వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టరేట్ కు వచ్చే వారి సౌకర్యార్థం కలక్టరేట్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయడం వలన నీడతో పాటు, ఆర్టీసి సేవలు సద్వినియోగం చేసుకొని ప్రశాంతంగా ప్రయాణం చేసి తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. వైరా మండలం లింగన్నపేట గ్రామానికి చెందిన నాగేశ్వర్ రావు అనే రైతుతో ఏ పంట సాగు చేస్తున్నారు, దిగుబడి ఎంత వస్తుంది, మొదలగు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. ఆయిల్ పామ్ సాగు వల్ల లాభం చేకూరుతుందని, మొదటి 3 సంవత్సరాలు అంతర్ పంటల వల్ల ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ సాగు వైపు దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. వరదల వల్ల దెబ్బతిన్న పంట పొలాలకు పరిహారం అందిస్తామని అన్నారు. విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రభుత్వ పాఠశాలలను బాగు చేసామని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని, తమతో పాటు తమ చుట్టూ వున్న ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చదివించేలా ప్రోత్సహించాలని తెలిపారు. బీ ఫార్మసీ విద్యార్థి ధీరజ్ తో మాట్లాడి చదువు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సుబ్లేడు గ్రామానికి చెందిన దివ్యాంగురాలు సైదమ్మ దరఖాస్తును కలెక్టర్ పరిశీలించారు. డీఎస్సీ పరీక్షలో ఎంపిక కాలేదని తనకు ఏదైనా పాఠశాలలో టీచర్ ఉద్యోగం ఇప్పించాలని కోరగా, జిల్లా కలెక్టర్ పరిశీలించి అందుబాటులో ఉన్న పాఠశాలలో వాలంటీర్ క్రింద ఎంపిక చేస్తామని, రాబోయే రోజులలో ప్రభుత్వం నిర్వహించే పరీక్షలకు సైతం సిద్ధం కావాలని సూచించారు.వైరా మండలం పాలడుగు గ్రామానికి చెందిన వృద్ధుడు రాజయ్య ఇంటి కొనుగోలు చేసి డబ్బులు చెల్లించలేదని, బెదిరిస్తున్నారని తెలుపగా, వైరా మండల తహసిల్దార్ తో చరవాణిలో కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటి విలువ ఇవ్వలేని పక్షంలో ఇంటిని తిరిగి స్వాధీనం చేసుకొని ఇప్పించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ఆదివారం నాడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నందు పర్యటిస్తారని, కలెక్టరేట్ బస్ స్టాప్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భోజనశాల, ఫీడింగ్ రూమ్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభిస్తారని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్వహణ సంఘాల సభ్యులు అందుబాటులో ఉండాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, డిఆర్డీవో సన్యాసయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఆటలో షర్మిల ఓ బంతి

### బాబు స్క్రిప్టునే చదువుతున్న షర్మిల

### మాజీమంత్రిపెద్దిరెడ్డి ఎదురుదాడి

**కడప,అక్టోబర్26(తెలంగాణ సమాజం):**

వైఎస్సార్ కుటుంబంలో ఆస్తి పంపకాల వ్యవహారం ప్రస్తుతం రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా మారింది. ఆస్తి పంపకాలకు సంబంధించి జగన్‌ను ఉద్దేశించి ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో షర్మిల వ్యాఖ్యలపై మాజీమంత్రి పెద్దిరెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు స్క్రిప్ట్ నే షర్మిల చదువుతున్నారని.. ఇవన్నీ ఎన్నికల ముందు గుర్తుకు రాలేదా అంటూ ప్రశ్నించారు. ఆమె కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. జగన్‌ను రాజకీయంగా దెబ్బతీసేందుకే ఇలాంటి కుట్రలు చేస్తున్నారన్నారు. చంద్రబాబు ఆడుతున్న ఆటలో షర్మిల బంతిగా మారారన్నారు. పార్టీ బలోపేతం కన్నా జగన్‌ను రాజకీయంగా దెబ్బ తీయడమే లక్ష్యంగా షర్మిల భావిస్తున్నారని విమర్శించారు. జగన్ విద్యుత్ శాఖతో మీటింగ్ జరిగితే ఛార్జీల పెంపు కోసమే అంటూ లీకులు ఇచ్చేవారన్నారు. కరెంటు ఛార్జీలు పెంచడం కోసమే మీటింగ్ అని చెబుతారంటూ మండిపడ్డారు. జగన్ తప్పిదం వల్లే ఛార్జీలు పెంచాల్సి వచ్చిందని కూడా అంటారన్నారు. విషపూరిత ధోరణిని రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తోందన్నారు. రాష్టంలో ఏం జరిగినా దానికి జగనే కారణమని చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో వ్యవసాయం దండగా అన్న చంద్రబాబు.. రైతుల పట్ల సవితి తల్లి ప్రేమ చూపిస్తున్నారంటూ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విరుచుకుపడ్డారు.వైఎస్ రాజశేఖరరెడ్డి బ్రతికుండగానే జగన్, షర్మిలకు సమానంగా ఆస్తి పంపకాలు చేశారని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి అన్నారు. జగన్‌కు బెంగుళూరులో ఇళ్ళు ఉందని షర్మిలకు హైదరాబాద్ లోటస్ పాండ్ ఇళ్ళు ఇచ్చారని తెలిపారు. వివాహం అయిన తర్వాత షర్మిల వాటాలు తీసుకొని మళ్ళీ ఆస్తులు కోరడం సమంజసం కాదన్నారు. జగన్ సొంతంగా వ్యాపారాలు చేసుకుంటూ అభివృద్ధి చెందారని తెలిపారు. వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు తండ్రికి దూరంగా ఉంటూ బెంగుళూరులో వ్యాపారం చేసుకున్నారన్నారు. రఘురాం సిమెంట్‌ను కొనుగోలు చేసి భారతి సిమెంట్స్‌ను ఏర్పాటు చేసుకున్నార న్నారు. షర్మిల ఆస్తుల్లో జగన్ వాటా అడగలేదని.. చెల్లి కోసం జగన్ సొంత ఆస్తుల్లో కూడా వాటా ఇచ్చారన్నారు. ఈడీ అటాచ్ చేసిన ఆస్తులు షర్మిల ట్రాన్స్ఫర్ చేసుకున్నా రని సతీష్ రెడ్డి వెల్లడించారు. కాగా.. ఇటీవల వైఎస్ అభిమానులకు షర్మిల బహిరంగ లేఖ రాసిన విషయం తెలిసిందే.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా పేషెంట్లకు పండ్లు పంపిణీ చేసిన సీఐ బాబురావు

**తెలంగాణ సమాజం (గూడూరు ప్రతినిధి)అక్టోబర్ 26**

మహబుబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఏరియా ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన గూడూరు సిఐ కలకోట బాబురావు, ఎస్సై గిరిధర్ రెడ్డి మరియు కానిస్టేబుల్స్ డాక్టర్స్ పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**వేములపల్లి తెలంగాణ సమాజం ప్రతినిధి:**

వేములపల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన పురాణపు ఏలియా, సందనబోయిన అంజయ్య ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు శనివారం స్థానిక నాయకులతో కలిసి మృతుల కుటుంబసభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు పార్టీ తరుపున ఆదుకుంటామని ఈ సందర్బంగా తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ మోసిన్ అలీ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి,నాయకులు చిర్ర మల్లయ్య యాదవ్,జెర్రిపోతుల రాములు గౌడ్, షేక్ మౌలాలి, చంద్రయ్య,వెంకటేశ్వర్లు,తరి సైదులు, వెంకన్న, జగన్,రమేష్ నారాయణ,అశోక్,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# శెట్టిపాలెం గ్రామం పరిధిలో నూతన నిర్మాణం చేస్తున్న రైస్ మిల్లు అనుమతులు రద్దు చేయాలి

### పొల్యూషన్ తో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

### చూసి చూడనట్లు ఉన్న పర్యావరణ అధికారులు,పోల్యూషన్ బోర్డ్

### ఆర్టీఐ పర్యవేక్షణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు నారాబత్తుల అనంతచారి

**వేములపల్లి తెలంగాణ సమాజం ప్రతినిధి:**



వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామం లో నూతనంగా నిర్మాణం చేస్తున్నా రైస్ మిల్లు అనుమతులు గ్రామ పంచాయతీ కార్యదర్శి నిలిపి వేయాలి అని ఆర్టీఐ పర్యవేక్షణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు నారాబత్తుల అనంతచారి డిమాండ్ చేశారు ఇప్పుడు ఉన్న మిల్లుల నుండి వచ్చే దుమ్ము ధూళి పొగ వల్ల శెట్టిపాలెం,వేములపల్లి, అన్నపురెడ్డి గూడెం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని ఆయా గ్రామాల పరిధిలోని పంట పొలాల్లో మురికి నీరు చేరి భూమి సాంద్రత తగ్గి పంటలు సరిగా పండటం లేదని అద్దంకి నర్కెట్పల్లి జాతీయ రహదారికి ఇరుపక్కల మిల్లులు ఉండడం తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అని దుమ్ము ధూళి బూడిద తో వాతావరణం కాలుష్యం అయితుంది, మిల్లుల నుండి వచ్చే వ్యర్థలు పంట కాల్వ లలో కలిసి పంటలు సరిగా పండడం లేదు, వాగులో ఆ వ్యర్థలు కలిసిన నీళ్లు మూగ జీవాలు తాగి చాలా పశువులు గోర్లు మేకలు చనిపోతున్నాయి అనారోగ్య బారిన పడుతున్నాయి, మిల్లుల నుండి వచ్చే పొగ పీల్చుకొవడం వల్ల శ్వాస కోశా వ్యాధులు వస్తున్నాయి, రోడ్డు మీద పోయే వాహనదరుల కన్లలో బూడిద పడడం వల్ల చాలా ప్రమాదలు జరుగుతున్నాయి అయిన పోల్యూషన్ అధికారులు చూచి చూడనట్లు వ్యవరిస్తున్నారని కొత్త మిల్లులకు అనుమతులు వెంటనే రద్దు చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున నిరసన చేయడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ కూడా వెంటనే స్పందించి అనుమతులు నిలిపి వేయగలరు



## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత పార్టీ ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్.

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 26.**

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పేదవాళ్లకు వరం లాంటిదని కార్పొరేట్ హాస్పిటల్ లో లక్షలు ఖర్చు చేసిన ప్రతి పేదవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందుతుందని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్ అన్నారు.దామరచర్ల యాదవ నగర్ చెందిన అప్పన బోయిన వెంకటేశ్ యాదవ్ పేరున వచ్చిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును శనివారం మిర్యాలగూడ క్యాంపు కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి గాలం వెంకన్న యాదవ్ అందించారు.అనారోగ్య బారిన పడి లక్షలు ఖర్చు చేసిన పేదవారు ప్రతి ఒక్కరూ ఒరిజినల్ బిల్లుల ద్వారా ఈ ముఖ్యమంత్రి సహాయ నిధిని పొందవచ్చని తెలిపారు.



## కేసిలమ్మ తండా స్కూల్లో ఉపాధ్యాయ వీడ్కోలు సమావేశం

**దోమ అక్టోబర్ 27తెలంగాణ సమాజం రిపోర్టర్**

వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం మోత్కూర్ ఎంపీపీ ఎస్ కేసిలమ్మ తండా స్కూలు కార్యక్రమంలో చందుముదిరాజ్ పాల్గొని 12 సంవత్సరాలుగా ఇదే స్కూల్లో సంధ్యారాణి .మరియు స్వాతి .పనిచేస్తూ పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పిస్తూ గురుకుల.రెసిడెన్షియల్ స్కూల్ లలో అడ్మిషన్స్ మరియు ఉద్యోగాలరిత్యా ఆర్మీ.కానిస్టేబుల్స్.మరియు ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన ఘనత వీళ్ళిద్దరికీ చెందుతుందని మాట్లాడుతూ వారిని సన్మానపరిచిన.దోమ మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి చందు ముదిరాజ్.ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ ఎం నౌసిను ఉపాధ్యాయురాలు ఇందిరా.మరియు గ్రామ మాజీ సర్పంచ్ హరి చందర్.రెడ్యా ఖదీర్.రవి.దేవి.కవిత.చందర్.గోవింద.హన్యనాయక్ గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు




# చిన్న పత్రికలకు అండగా ఉంటాం.

### అక్రిడిటేషన్ కార్డులు పెంచేందుకు కృషి- టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ

**హైదరాబాద్ తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 26.**

చిన్న పత్రికలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని టియూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ అన్నారు.శుక్రవారం యూనియన్ కార్యాలయంలో చిన్న పత్రికల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చిన్న పత్రికలకు అక్రిడిటేశన్ కార్డులు, అఫ్ గ్రేడ్ విషయంలో ఎదుర్కొంటున్న పలు అంశాలను దృష్టికి తేగా ఆయా సమస్యల పరిష్కారానికి మీడియా అకాడమీ చైర్మన్ అక్రిడిటేశన్ మార్గనిర్దేశకాల ప్రత్యేక కమిటి చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.2018 నుంచి అఫ్ గ్రేడ్ పెండింగ్ ఉన్న విషయంతో పాటు అక్రిడిటేశన్ కార్డులను పెంచేందుకు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఇళ్ళ స్థలాలు హెల్త్ కార్డుల విషయంలోనూ చిన్న పత్రికలకు సముచిత స్థానం ఉంటుందన్నారు.టియూడబ్ల్యూజే-ఐజేయూకు అనుబంధంగా ఉన్న తెలంగాణ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ కు ఆయా జిల్లాల్లోని మీడియా అక్రిడిటేశన్ కమిటీల్లోనూ సభ్యులుగా ఉంటారన్నారు. పదేళ్లుగా చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న ఆయా సమస్యల పట్ల తమకు అవగాహన ఉందని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ సందర్బంగా నల్గొండ జిల్లా చిన్న పత్రికల సంఘం నేతలను అభినందించారు.ఐక్యంగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి యాతాకుల అశోక్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు దాస్ మాతంగి యూనియన్ నాయకులు బొమ్మపాల వెంకటయ్య యూనియన్ నాయకులు షేక్ అహ్మద్ అలీ సోమవరపు యాదయ్య కోటగిరి చంద్రశేఖర్ మక్సుద్ అహ్మద్ కొమ్మరాజు శ్రీనివాసులు తదితరు పాల్గొన్నారు.



### ఆరోగ్య ఉప కేంద్రం

# సేవలు ఉపయోగించుకోవాలి

### వ్యాధి నిరోధక టీ కాల కార్యక్రమాన్ని పరిశీలించిన డివిజన్ హెల్త్ ఎడ్యుకేటర్ వి సత్యనారాయణ రెడ్డి.





**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి అక్టోబర్ 26.**

గ్రామాల్లో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాలు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఏర్పాటు చేయబడ్డాయని చిన్న వాళ్ల నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ఆరోగ్యపకేంద్రానికి చేరుకొని ఆరోగ్య సమస్య పరిష్కరించుకోవాలని డివిజన్ హెల్త్ ఎడ్యుకేటర్ వి సత్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించేందుకు డివిజన్ హెల్త్ ఎడ్యుకేటర్ వి సత్యనారాయణ రెడ్డి దామరచర్ల మండల పరిధిలో వాడపల్లి, గణేష్ పహాడ్ ఆరోగ్య ఉప కేంద్రాలను సందర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య ఉప కేంద్రములో జరిగిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పరిశీలించి ఆరోగ్య కార్యకర్తలు ఆశాలకు పలు సూచనలు చేశారు.ఆరోగ్య ఉప కేంద్రంలో గర్భిణీస్త్రీలు బాలింతలు చిన్న పిల్లలను కిశోర బాలికలను నమోదు చేసుకొని వారికీ ఆరోగ్య సేవలు అందించబడతాయని అన్నారు.క్షయ లెప్రసీ మలేరియా డెంగీ డయేరియా రక్త పోటు షుగర్ వ్యాధులకు పరీక్షలు జరిపి చికిత్స అందిస్తారని తెలిపారు.రక్త హీనతకు పరీక్షలు చేసి ఐరన్ మాత్రల పంపిణీ చేయుట అవసరమైన వారిని వైద్య నిపుణులచే పరీక్షలు చేయించి వారికి చికిత్స చేయడం జరుగుతుందని అన్నారు.ప్రతి బుధవారం శనివారం లలో పిల్లలకు గర్భిణీ స్త్రీలకు వ్యాధినిరోధ టీకాలు ఇవ్వాలని నర్సులకు తెలిపారు.వ్యాధులను అరికట్టుటలో వ్యాధి నిరోధక టీ కాల ప్రాముఖ్యత ఎంతో ఉన్నదని అన్నారు.అలాగే ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు తప్పక ఇప్పించాలని చెప్పారు.ఇవి తీసుకోవడం వల్ల వ్యాధులు వ్యాధి నిరోధక శక్తి వృత్తి చదువుతుందని వ్యాధులు సోకినప్పుడు వాటి సామర్థ్యంతో నిర్మూలిస్తుందని అన్నారు.మన దేశంలో సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అమలైన తరువాత పిల్లల్లో సమయం వచ్చే మరణాలు అంగవైకల్యం అరికట్టబడ్డాయని తెలియజేశారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ ఉప కేంద్రాల్లోనూ అంగన్వాడి కేంద్రంలోనూ ఉచితంగా లభిస్తాయి అని తెలిపారు. ప్రస్తుతం క్షయ పోలియో కంఠసరి కోర%శీ%త్ దగ్గు ధనుర్వాతం హెప్టైటిస్ బి హిమోఫిలాస్ ఇన్ ఫ్లుఎంజ మెదడు వాపు వ్యాధులకు టీకాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు ఈ వ్యాధి నిరోధక టీకాల పట్ల అవగాహన కలిగి ఉండి వ్యాధులను అరికట్టుటలో తమ వంతు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే ప్రతి గర్భిణీ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు అయినట్లయితే పుట్టిన బిడ్డకు వెంటనే ఇవ్వాల్సిన టీకాలు ఉచితంగా అందజేస్తారని తెలిపారు.శిశువు పుట్టిన అరగంటలో తల్లి వద్ద లభించే ముర్రు పాలు శిశువుకి పట్టడం ద్వారా శక్తి కలిగి ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో స్వరాజ్యం విమల ఆశా కార్యకర్తలు కౌసల్య పద్మ గౌసియా రమణకుమారి వాడపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### పోలీస్ అమరవీరుల త్యాగాల వల్లనే

# మనమంతా స్వేచ్ఛాయుత

### వాతావరణంలో జీవిస్తున్నాం జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఐఏఎస్.

**(భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ జిల్లా బ్యూరో)**

పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం.వారందరిని స్మరించుకోవడం మనందరి బాధ్యత జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.కొత్తగూడెం : కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ.పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ సూచనల మేరకు ఈరోజు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ ర్యాలీ లక్ష్మీదేవిపల్లి సెంట్రల్ పార్క్ నుండి మొదలయ్యి,ముర్రేడు వాగు బ్రిడ్జి,గణేష్ టెంపుల్,సూపర్ బజార్, బస్టాండ్ సెంటర్,పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుండి రామవరం మీదుగా రుద్రంపూర్ పార్క్ వరకు సాగింది. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్,ఎస్పీ తో పాటు జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్, ఓఎస్డి సాయిమనోహర్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు, శ్రీనివాస్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, కొత్తగూడెం 1టౌన్ సీఐ కరుణాకర్,2టౌన్ సీఐ రమేష్,3టౌన్ సీఐ శివప్రసాద్,జూలూరుపాడు సీఐ ఇంద్రసేనా రెడ్డి,ఆర్ఐలు రవి,సుధాకర్,కృష్ణారావు మరియు ఎస్సైలు,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.ఎంతో ఉత్సాహంగా ప్రతి ఒక్కరూ ర్యాలీలో పాల్గొని సుమారుగా 13 కిలోమీటర్లు సైకిల్ తొక్కి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈరోజు ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆహ్వానించినందుకు పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలియజేశారు.సందర్భం ఏదైనా సరే నిత్యం ప్రజలకు సేవలందిస్తూ,శాంతి భద్రతల పరిరక్షణకు పాటుపడుతూ అహర్నిశలు కష్టపడేది పోలీస్ శాఖ అని అన్నారు.దేశ సరిహద్దుల్లో పహారా కాస్తూ ఉగ్రవాదుల నుండి,విద్రోహక శక్తుల నుండి మనల్ని కాపాడుతూ ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోయారని అన్నారు.వారి త్యాగాలు చిరస్మరణీయమని, ఎల్లప్పుడూ వారిని స్మరించుకుంటూ ఇలాంటి కార్యక్రమాలను మనం నిర్వహించుకోవాలని అన్నారు.అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మాట్లాడుతూ రక్తం గడ్డ కట్టే చలిలో దురాక్రమణలను అడ్డుకొని దేశం కోసం తమ ప్రాణాలనర్పించిన పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మరువకూడదని అన్నారు.దేశ అంతర్గత భద్రతలో భాగంగా విధులు నిర్వర్తిస్తూ ప్రతి ఏడాది ఉగ్రవాదుల చేతుల్లో,సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని తెలిపారు.వారందరిని స్మరించుకుంటూ ఈ నెల 21 నుండి 31 వరకు ఈ సంస్మరణ కార్యక్రమాలను జరుపుకుంటున్నామని తెలియజేసారు.విధి నిర్వహణతోపాటు పోలీసు అధికారులు సిబ్బంది తమ దైనందిన జీవితంలో ఏదో ఒక వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.




### కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన

# పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య

**(కులకచర్ల : తెలంగాణ సమాజం : అక్టోబర్ : 26)**

కులకచర్ల మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్గా మండల పరిధిలోని ముజాహిద్పూర్ గ్రామానికి చెందిన బిఎస్ ఆంజనేయులు ను ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన విషయం అందరికీ తెలిసిందే. ఈ శుభ సందర్భాన కులకచర్ల పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, సీఈవో బక్కారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం నూతన వ్యవసాయ మార్కెట్




చైర్మన్ గా ఎంపికైన ఆంజనేయులును పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొనడం జరిగింది

# కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మాణం

అన్నికేసులపైనా
విచారణ సాగుతున్నాయి
అవినీతి నేతలను ఎవ్వరినీ
వదిలే ప్రసక్తి లేదు
కాంగ్రెస్ ఇచ్చిన
హామీలన్నీ నెరవేరుస్తుంది
కేబినేట్ విస్తరణ అధిష్ఠానం,
సిఎం చూస్తారు
త్వరలోనే పార్టీ పునర్వ్య
వస్థీకరణ చేపడతాం
మీడియాతో ఇష్టాగోష్ఠిలో
పిసిసి చీఫ్ మహేశ్ కుమార్



**న్యూఢిల్లీ,అక్టోబర్26**

**(తెలంగాణ సమాజం):**

కమిషన్ల కోసమే కాళేశ్వరం నిర్మించారని ప్రపంచానికంతా తెలిసిందని, అందుకే కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్యలకు సర్వత్రా డిమాండ్ పెరుగుతోందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. అవినీతి పరులను ప్రభుత్వం వదలబోదని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కమిషన్ల కోసం కాళేశ్వరం డిజైన్ మార్చి వ్యయం పెంచారని ఆరోపించారు. కమిషన్ల కోసం కాళేశ్వరం కట్టారని.. ప్రజాధనం దుర్వినియోగం చేశారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన అవకతవకలపై కమిషన్ విచారణ జరపుతోందని.. కాళేశ్వరం వాస్తవాలు బయటకు రావాలని అన్నారు. అన్యాయంగా ప్రభుత్వం ఎవరిపైన కేసులు పెట్టదని.. అదే విధంగా తప్పు చేసిన ఎవరినీ వదలదని హెచ్చరించారు. రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిన కేబినెట్ విస్తరణపై గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. శనివారం మీడియా ప్రతినిధులతో ఇష్టగోష్టిగా మాట్లాడారు. మంత్రివర్గ విస్తరణ ఏఐసీసీ, ముఖ్యమంత్రి కనుసన్నలలో జరుగుతుందని.. తాను పార్టీ వ్యవహారాలు మాత్రమే చూస్తున్నానని అన్నారు. కేబినెట్ విస్తరణ పార్టీ హై కమాండ్ చూసుకుంటుందని స్పష్టం చేశారు. త్వరలో పీసీసీ నూతన కార్యవర్గ నియామకం ఉంటుందని.. డీసీసీలుగా ఎమ్మెల్యేలతో పాటు సమర్థులకు కార్యవర్గంలో స్థానం ఉంటుందని అన్నారు. ఇతర పార్టీల నాయకుల చేరికలతో కొన్ని సమస్యలు తలెత్తాయని.. పాత కొత్త నేతలను సమన్వయం చేసుకోవాల్సి ఉందని అన్నారు. జీవన్ రెడ్డి సన్నిహితుడు మరణంతో మనస్తాపానికి లోనయ్యారని.. బాధతో ఆయన లేఖ రాశారన్నారు. జీవన్ రెడ్డి పార్టీలో సీనియర్ నాయకుడని.. ఆయనకు పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాష్ట్రంలో పొలిటికల్ బాంబు పేలుతాయంటూ మంత్రి పొంగులేటి చేసిన కామెంట్స్ స్పందిస్తూ.. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారి గురించే పొంగులేటి మాట్లాడారని భావిస్తున్నానని అన్నారు. అక్కినేని ఫ్యామిలీ, సమంతపై కొండా సురేఖ మాటలను పార్టీ పరంగా సమర్థించమన్నారు. వెంటనే కొండా సురేఖ తన మాటలు ఉపసంహరించుకున్నారని గుర్తు చేశారు. రానున్న డిసెంబర్ నెలలో కొన్ని శుభవార్తలు వింటారని మహేష్ గౌడ్ అన్నారు. మరోవైపు.. 2029 ఎన్నికలు మాకు ఫైనల్ అని.. రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి ఉంటుందని తెలిపారు. బీసీ విషయంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కొంత డివియేట్ అవుతున్నారని.. ఆయనతో నేను, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్ చార్జ్ దీపదాస్ మున్సి మాట్లాడామని.. అన్ని సర్దుకుంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీ కులగణనపై నవంబర్‌లో సమావేశాన్ని నిర్వహించాలని అనుకుంటున్నామని.. ఆ సమావేశానికి మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలను ఆహ్వానించామని తెలిపారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారని కుమార్ గౌడ్ అన్నారు. వారు చేసిన తప్పులకు కేసీఆర్, కేటీఆర్‌లను రెండు, మూడేళ్లుకాదని.. పదేళ్ల జైలు శిక్ష కూడా తక్కువేనని అన్నారు. అలాగే విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఇప్పుడు చాలా తక్కువధరకే విద్యుత్ దొరుకుతుందని స్పష్టం చేశారు. విద్యుత్ చార్జీల పెంపు ఆలోచన లేదని అన్నారు. కేసీఆర్‌కు ఉన్న ఆర్థిక వెసులుబాటు తమకు లేదని చెప్పారు. తెలంగాణ ఏర్పడ్డప్పుడు మిగులు బడ్జెట్‌తో ఉంది, కానీ పదేళ్లలో రూ.8లక్షల కోట్లు కేసీఆర్ తెలంగాణపై అప్పు చేశారని విమర్శించారు. ఏ పథకాన్ని ఆపలేదు. త్వరలోనే పథకాలను గ్రౌండ్ చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్లలో విడుతాల వారిగా చేసిన దానికంటే తాము రుణమాఫీ చేసిన మొత్తం ఎక్కువేనని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, కేసీఆర్ చేసిన అప్పులను ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతాం, పథకాలను ఎగ్గొట్టాలనే ఆలోచన లేదని చెప్పారు. హైడ్రాలో ఒక్కటే పేదల ఇల్లు కూలిందని చెప్పారు. సోషల్ మీడియాలో అనైతికంగా ప్రచారం చేస్తున్నారు. విచ్చలవిడిగా డబ్బు ఖర్చు పెడుతూ పట్టుకుందమంటే పట్టుకునే వీలు లేకుండా విదేశాల్లో ఉంటూ నడుపుతున్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో యథేచ్ఛగా చెరువుల కబ్జా జరిగింది. వయనాడులో జరిగిన విధ్వంసం తెలంగాణలో జరగకూడదనే యుద్ధప్రాతిపదికన మూసీ ప్రక్షాళన చేపట్టాంమని వివరించారు. విడతల వారిగానే మూసీ ప్రక్షాళన చేస్తున్నాం. హైడ్రాతో పేదవారికి నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటాం. హైడ్రా, మూసీపై రివ్యూ చేస్తున్నాం. పేద, మధ్యతరగతి వారికి అన్యాయం కలగకుండా చర్యలు ఉంటాయని అన్నారు. జీవో నెంబర్ 29పై ఎవరికి నష్టం జరుగదని అధికారులు చెప్పారు. మెరిట్ లిస్ట్‌లో ఎవరికి అన్యాయం జరగడం లేదు. జీవో నెంబర్ 29పై ఎవరు ఆందోళన చేశారో, ఎందుకు చేశారో తెలియడం లేదన్నారు. నెలలు అవుతుంది, ప్రతిపక్ష నేత ఎక్కడికి పోయాడు. ప్రజల సమస్యలపై కేసీఆర్ ఎందుకు బయటకు రావడం లేదు. కేసీఆర్‌కు ప్రజలు ప్రతిపక్ష నేత హోదా ఇస్తే ఆయన చేస్తున్నది ఏంటని అన్నారు. సీఎం తమ్ముడు తిరుపతి రెడ్డి ఆయన ఇల్లును కూల్చామనే చెప్పారు, కానీ కోర్టు డైరెక్షన్ వల్లే కూల్చలేదు. ప్రభుత్వానికి ఎవరైనా విరాళాలు ఇవ్వొచ్చు, అదాని ఇచ్చారు అంతే. ప్రతిపక్షాల రాద్ధాంతంతో ప్రజలు ఆందోళనలో ఉన్నారు, అంతే తప్ప భవిష్యత్ తరాలకోసమే హైడ్రా, మూసీ ప్రక్షాళన అని వివరించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రభావం ఉండదు. బీఆర్ఎస్‌లో ఏముందని చేరతారు. కేసీఆర్ కనబడటం లేదు, ఎవరిని చూసి బీఆర్ఎస్‌లో చేరతారు. ఏ కేసును నీరుగార్చే ప్రయత్నం చేయడం లేదు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, భూ ఆక్రమణలు ఇలా అన్ని కేసుల విచారణ ఉంటుంది, ఫోన్ ట్యాపింగ్ పెద్ద వ్యవహారం. కేంద్రాచట్టలు వర్తిస్తాయి. కేసీఆర్ చేసినట్లు మేము మోసం చేయమనే క్లారిటీతో ప్రజలున్నారు. పార్టీలో ఉన్న నేతలను కాపాడుకునేందుకే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారని కొందరు చెప్పుకుంటున్నారు. త్వరలోనే మరిన్ని చేరికలు ఉంటాయి. కేటీఆర్‌తో సన్నిహితంగా ఉన్నవాళ్లే కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## ఆయిల్ పాంమ్ సాగు విస్తీరణ అధ్యయనం కోసం

# మలేషియాలో పర్యటిస్తున్న తుమ్మల

పామాయిల్ సాగు తో రైతులను రాజు
గా మార్చిన మంత్రి తుమ్మల
తెలంగాణ లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ
పై అధ్యయనం కోసం మలేషియా లో
మూడు రోజుల పర్యటన
ఆయిల్.పామ్.సాగుసాంకేతిక
పద్ధతులుప్రాసెసింగ్ ప్లాంట్స్ నిర్వహణరిఫైనరీ
ప్లాంట్స్ పరిశీలనఆయిల్ పామ్ సాగు
తో రైతన్న ఇంట సిరులు పంట
యావత్ దేశానికే ఆయిల్
పామ్ హబ్ గా తెలంగాణ
వ్యవసాయ శాఖమంత్రిగా
భవిష్యత్ తరాలకు బాటలు వేస్తున్న తుమ్మల
తెలంగాణ లో ఆయిల్ పామ్
సాగు ఆద్యుడు గాతుమ్మలతనదైనచరిత్ర




**ఖమ్మం తెలంగాణ**

**సమాజం బ్యూరో అక్టోబర్ 26**

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ కోసం ఆయిల్ పామ్ సాగు లో సాంకేతిక సాగు పద్ధతులు ప్రాసెసింగ్ ప్లాంట్స్ రిఫైనరీ ప్లాంట్స్ నిర్వహణ ఏర్పాటు పై అధ్యయనం కోసం మలేషియా లో మూడు రోజుల పాటు స్టడీ టూర్ చేసారు.వ్యవసాయ ఉద్యానవన శాఖల అధికారులు తో కలసి మలేషియా వ్యవసాయ శాఖ మంత్రి తో పాటు పలువురు ఆయిల్ పామ్ రంగంలో ఉన్న కంపెనీల వారిని కలిశారు.కౌలాలంపూర్ లో ప్లాంటేషన్ కమోడిటీస్ ఇండస్ట్రీ మంత్రి జోహరి ఘనీ తో సమావేశం అయ్యారు.మ్యాట్రేడ్ చైర్మన్ రీజల్ మెరికాన్ తో సమావేశం అయ్యారు.పహాంగ్ రాష్ట్రం జెరంటూట్ లో ఆయిల్ పామ్ సీడ్ గార్డెన్ ఆర్ అండ్ డీ సెంటర్ పరిశీలించారు.పుత్రజయ లో మలేషియా వ్యవసాయ శాఖ మంత్రి తో సమావేశం అయ్యారులిసేలాంగర్ లో ఆయిల్ పామ్ హార్వెస్టింగ్ ఇక్విప్‌మెంట్ ఫీల్డ్ డెమో పరిశీలన చేసారులినాడు పూజ్యులు ఎన్టీఆర్ చేతుల మీదుగా నాటిన పామాయిల్ మొక్కఉమ్మడి ఖమ్మం జిల్లాలో పామాయిల్ సాగు ప్రస్థానం లో తొలి మొక్క పూజ్యులు ఎన్టీఆర్.నాటారు.నాడు మంత్రిగా ఉన్న తుమ్మల పామాయిల్ సాగు విస్తరణ లో గత నలభై ఏళ్లు గా ఎంతో కృషి చేస్తున్నారు.పదవులు శాశ్వతం కాదు చేసిన మంచి పనులే చరిత్రలో నిలుస్తాయిమంత్రి తుమ్మలలి రాజకీయాల్లో పదవులు శాశ్వతం కాదు చేసిన మంచి పనులే చరిత్రలో నిలుస్తాయని మంత్రి తుమ్మల సంకల్పం.నలభై ఏళ్ల రాజకీయ జీవితం లో ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ప్రతి పల్లెకు రహదారి ఏర్పాటు తో ప్రగతి బాట పట్టించారు.తుమ్మల రెండు అంశాలు అజెండాగా తీసుకున్నారు1రహదారులు2వ్యవసాయంఏ గ్రామానికైనా విద్యా వైద్యం మార్కెటింగ్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందాలంటే రహదారులు కీలకం అని నమ్మారు.రహదారి ఉంటేనే పల్లెలు ప్రగతి బాట పడతాయని సంకల్పం తో ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ప్రతి పల్లెకు రహదారి డబుల్ రోడ్లు జాతీయ రహదారుల తో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రగతి బాటలో దూసుకు పోతుందంటే తుమ్మల లాంగ్ విజన్ కారణం.రైతు బిడ్డగా రైతుగా మట్టినే నమ్ముకున్న రైతులు సాంప్రదాయ వ్యవసాయం లో చితికి పోయి ఆత్మహత్య లతో రైతన్న ఇంట విషాద శోకాలు విని చలించి పోయిన తుమ్మల తానొక్కడే కాదు తోటి రైతులు లాభాలు వచ్చే పంటలు సాగు చేయాలనే సంకల్పం తో ఆయిల్ పామ్ సాగు విస్తరణ కు నలభై ఏళ్లుగా రైతాంగం తలరాత మార్చే యజ్ఞం చేస్తున్నారు తుమ్మల.ఆ యజ్ఞ ఫలాలు యావత్ తెలంగాణ లో లక్షలాది మంది రైతులు కుటుంబాల్లో సిరులు కురిపించే లా ఆయిల్ పామ్ సాగు విస్తరణ లో వ్యవసాయ శాఖ మంత్రి గా తుమ్మల తనదైన ముద్ర వేస్తున్నారు.రాజకీయాల్లో భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులు తో పూజ్యులు ఎన్టీఆర్ ఇచ్చిన రాజకీయ అవకాశం తో చంద్రబాబు కేసీఆర్ రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో మంత్రి గా కేవలం పదవీ కాంక్ష కాకుండా తనకున్న అధికారం తో లక్షల మంది రైతుల తలరాత మార్చాలనే తుమ్మల పట్టుదల సాకారం అవుతున్న వేళ యావత్ దేశానికే కే తెలంగాణ ఆయిల్ పామ్ హబ్ గా మారే రోజులు సమీపంలోనే ఉన్నాయి.పదవులు శాశ్వతం కాదు చేసిన మంచి పనులే చరిత్రలో నిలుస్తాయని చెప్పడానికి ఆయిల్ పామ్ సాగు విస్తరణలోమంత్రి తుమ్మల ప్రస్థానం ఓ చరిత్రరైతాంగం పక్షాన తుమ్మల గారికి శుభాకాంక్షలు తెలుపుతూఇట్లుఉమ్మడి ఖమ్మం జిల్లా ఆయిల్ పామ్ రైతాంగం

# బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి
ముఖ్య అతిథిగా విచ్చేసిన అసెంబ్లీ బీజేపీ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ శివ రాజు ,

**పరిగి అక్టోబర్ 27 తెలంగాణ సమాజం రిపోర్టర్**

పరిగి కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి వార్డు మెంబెర్ లను,సర్పంచ్ లను, ఎంపిటిసి లను గెలుపుంచుకోవాలని అన్నారు.ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వం స్వీకరించి నరేంద్రమోధీ గారి నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు.సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరలో ముగుస్తుంది కాబట్టి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి ఈరోజు వ్యాపారస్తులు రైతులు పెద్ద సంఖ్యలో బీజేపీ సభ్యత్వ తీసుకున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్ రెడ్డి , జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు నక్కల్ వెంకటయ్య , బిజెపి పరిగి పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ రెడ్డి , బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రాము యాదవ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య ,బీజేవైఎం జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రజక, పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు , ఓబిసి మోర్చ పరిగి అసెంబ్లీ కన్వీనర్ విజయ్ కుమార్ , పరిగి పట్టణ కోశాధికారి జైశ్రీరామ్ , పరిగి టౌన్ దళిత మోర్చా అధ్యక్షులు రమేష్ , రాజు, బిజెపి యువ నాయకుడు నరసింహా , తదితరులు పాల్గొన్నారు






## ఎనీమియా పేషంట్ యాదమ్మ కి అత్యవసర సమయంలో రక్త దానం చేసిన ఇంతియాజ్ మీర్జా

**మెదక్ (తెలంగాణ సమాజం ప్రతినిధి)**

**అక్టోబర్ 27**



మెదక్ జిల్లా చిలిపిచే డ్ మండల్ చిట్కుల్ గ్రామానికి చెందిన ఇంతియాజ్ మిర్జా అత్యవసర పరిస్థితుల్లో మెదక్ గవర్నమెంట్ హాస్పిటల్ లో ఎనీమియా పేషంట్ యాదమ్మ కి రక్తం అవసరం ఉంది అని చెప్పగానే వెంటనే స్పందించి రక్త దానం చేశారు..రక్త దానం చేయడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు,ఇప్పటికీ 24 సార్లు రక్త దానం చేశారని ఇకముందు ఇలాగే సామాజిక సేవ చేయడానికి ప్రజలకు సేవచేయడానికి ఎన్నో సామాజిక కార్యక్రమాలు కూడా చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన తెలిపారు...లి రక్తదాత సుఖీభవ

## పోలీస్ అమరుల వార్షికోత్సవం సందర్భంగా రక్తదానం..... ఎస్సై కృష్ణయ్య

**మాడుగులపల్లి అక్టోబర్ 26 తెలంగాణ సమాజం ప్రతినిధి:**



పోలీసుల అమరుల స్మారక వార్షికోత్సవాలు సందర్భంగా మాడుగుల పల్లి ఎస్సై కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా రక్తదానం నిర్వహించారు అనంతరం ఎస్సై మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ చెడు వేసనాలకు గురికాకూడదని తెలిపారు మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతకాయల సురేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు రక్తదానం నిర్వహించారు

## నిరుద్యోగ యువకులకు ఉపాధి శిక్షణ మరియు ఉద్యోగమ

**తెలంగాణ సమాజం ప్రతినిధి**



నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (న్యాక్) మరియు కార్మీక సంక్షేమ మండలి శాఖ తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ మరియు ఉద్యోగము కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు న్యాక్ అసిస్టెంట్ డైరెక్టర్ వరంగల్ ఉమ్మడి జిల్లాలు %ూ%. అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు, శిక్షణ తీసుకొనే అభ్యర్థులు 18 సంబీలు నుండి 35 సంబీలు వయస్సు కలిగిన యువకులకు 3నెలలు (90 డేస్ ) పాటు ఉచిత శిక్షణ ఇచ్చి, శిక్షణ అనంతరం కోర్సుకు సంబంధించిన సర్టిఫికెట్ మరియు తెలంగాణ రాష్ట్రంచే గుర్తింపు పొందిన నిర్మాణ కంపెనీలలో ఉద్యోగం 100%. ఇవ్వబడుతుంది, శిక్షణ కాలంలో అభ్యర్థికి మధ్యాహ్న భోజనం, యూనిఫాం, స్టడీ మెటీరియల్, స్టేషనరీ, శిక్షణ కోర్సుకు సంబంధించిన ప్రాక్టికల్ మెటీరియల్ ఇస్తామని తెలిపారు, ప్లంబింగ్ %ఁ% శానిటేషన్ మరియు లాండ్ సర్వేయర్ కోర్సులలో శిక్షణ ఇవ్వబడును, మరియు విద్యార్హతలు ఎస్ఎస్సి పాస్ మరియు ఆ పైన ఉండాలన్నారు, దరఖాస్తు చేసుకొనుటకు కావలసినవి:- 1),అభ్యర్థి స్టడీ సర్టిఫికెట్ జీరాక్స్ 2),ఆధార్ కార్డు కిరాక్స్ 3),కులం సర్టిఫికెట్ 4),పాస్ పోర్ట్ సైజు ఫోటోలు-5, మరియు తల్లి లేదా తండ్రివి కావలసినవి:- 1),లేబర్ కార్డు 2), ఆధార్ కార్డు 3),ఈ - కార్డు 4),రేషన్ కార్డు మొదలగునవి తీసుకొని ఈ క్రింది అడ్రసులో ట్రైనింగ్ ఇన్చార్జి %+%.లక్ష్మాన్ రావు , సెల్ నెంబర్: 9989615161 లో సంప్రదించగలరు, ట్రైనింగ్ అడ్రస్: ఎన్ ఎ సి ట్రైనింగ్ సెంటర్ , %జ/శీ%, గవర్నమెంట్ వెటర్నేటి హాస్పిటల్ క్యాంపస్, ద్వారకపేట్ రోడ్, నర్సంపేట, వరంగల్ రూరల్.చివరి తేది: 28/10/2024.

## కార్తీకమాసం పురస్కరించుకుని నల్లగొండ రీజియన్లోని అన్ని డిపోల నుండి పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు

### ఉమ్మడి నల్గొండ రీజినల్ మేనేజర్ యం.రాజశేఖర్

**నల్లగొండ తెలంగాణ సమాజం ప్రతినిధి:**



ఉమ్మడి నల్గొండ రీజియన్ లోని అన్ని డిపోల నుండి కార్తీకమాసమును పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడపుతున్నట్లు ఉమ్మడి నల్గొండ రీజినల్ మేనేజర్ యం. రాజశేఖర్ శనివారము ప్రకటనలో తెలిపారు. పంచారామ క్షేత్రాలైన అమరావతి(అమరలింగేశ్వరాస్వామి), భీమవరం(సోమేశ్వరస్వామి), పాలకొల్లు (క్షీరారామలింగేశ్వరస్వామి), సామర్లకోట(భీమలింగేశ్వరస్వామి), ద్రాక్షరామం(భీమేశ్వరస్వామి) క్షేత్రాలకు నవంబర్ నెల 3,10,17,24 తేదీలలో ప్రతిఆదివారము రాత్రి 08:00 గంటలకు అన్ని డిపో బస్సు స్టేషన్ ల నుంచి ప్రత్యేక బస్సులు బయలుదేరుతాయని తెలిపారు. ఒకే రోజులో పంచారామ క్షేత్రాలను దర్శించుకొను అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు.అదేవిధంగాకార్తీకపౌర్ణమి సందర్భంగా నవంబర్ 13న తమిళనాడులోని అరుణాచలగిరి ప్రదర్శన మరియు కాణిపాక, వేలూరు గోల్డెన్ టెంపుల్ పుణ్య క్షేత్రాలు దర్శనానికి అన్ని డిపోల నుంచి నవంబర్ 13వ తేదీ రాత్రి 08:00 గంటలకు బస్సులు బయలుదేరి తిరిగి 16వ తేదీ ఉదయంలోగ అన్ని డిపోలకు చేరుకుంటాయి అని గిరిప్రదర్శనకు బుకింగ్ చేసుకోవాలనుకునేవారు సమీప డిపో కేంద్రాలను సంప్రదించగలరని సూచించారు. అన్ని డిపోల పరిధిలోని భక్తులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

డిపో కేంద్రాల సమాచారం కొరకు ఈ క్రింది నెంబర్ లను సంప్రదించగలరు అని తెలిపారుమిర్యాలగూడ:08689 241111, నల్గొండ:7382834610, సూర్యాపేట హైటెక్:949492665 మరియు సూర్యాపేట న్యూ:7382943819, కోదాడ్:7780433533, దేవరకొండ:8639049226, యాదగిరిగుట్ట:9885103165.



## అనంతసాగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో మృత్యురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**(కులకచర్ల : తెలంగాణ సమాజం : అక్టోబర్ : 26)**

నిరుపేద కుటుంబాలకు తాము అండగా ఉంటామని అనంతసాగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అన్నారు.శనివారం కులకచర్ల మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో నిరు పేద కుటుంబానికి చెందిన రేగొండి ఎల్లమ్మ అనారోగ్యముతో మృతి చెందడం తో కాంగ్రెస్ నాయకుల వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యాన్ని కల్పిస్తూ అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది



## వరంగల్లో వైద్యులను ఆకట్టుకున్న వాసు ఆర్గానిక్స్

**తెలంగాణ సమాజం ప్రతినిధి**

మడికొండ స్థానిక రెడ్డి కన్వేషన్ లో శనివారం నిర్వహించిన7వ వార్షికేత్సవ టీసీఓజి కాకిలెన్స్ సందర్భంగా నాటల్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వాసు ఆర్గానిక్స్ స్టాల్ వైద్యులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా వాసు ఆర్గానిక్స్ కంపెనీ ఉద్దేశించి డైరెక్టర్ ఆఫ్ సెల్స్ నందకిశోర్ జోనల్ మెనెజర్ రవిశంకర్, మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా బేస్ట్ క్వాలిట ఆస్ని పడుకు అందిస్తు సేవ చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్లాగౌడ్, శ్యాంసుందర్ సునిల్ తదితరులు పాల్గొన్నారు.




# దండుపాళ్యం బ్యాచ్‌లా బీఆర్ఎస్ సోషల్ మీడియా

## కేటీఆర్, హరీష్ రావులకు మతి భ్రమించింది

## టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆగ్రహం

**హైదరాబాద్,అక్టోబర్26(తెలంగాణ సమాజం):**

బిఆర్ఎస్ సోషల్ మీడియా దండుపాళ్యం బ్యాచ్‌లా మారిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై తప్పుడు ప్రచారం చేసిన వాళ్లను వదిలిపెట్టనని హెచ్చరించారు. తాను కలెక్టర్‌ను తిట్టినట్టు వీడియో క్రియేట్ చేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తనపై ట్రోల్ చేసేవాళ్లు దొరికితే బట్టలూడదీసి కొడతాననని జగ్గారెడ్డి వార్నింగ్ ఇచ్చారు. బిఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీష్ రావులపై జగ్గారెడ్డి విరుచుకు పడ్డారు. వారిద్దరికీ మతిభ్రమించిందని దుయ్యబట్టారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన.. అధికారం లేక కెటిఆర్, హరీశ్ రావు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారని ఫైరయ్యారు. ఇక, మహిళా కలెక్టర్‌పై తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఓ కలెక్టర్‌కు తాను ఫోన్ చేస్తే ఎత్తలేదని, దీంతో తనకు కోపం వచ్చి తిట్టానంటూ బహిరంగంగానే చెప్పారు. కలెక్టర్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. దీనిపై జగ్గారెడ్డి మరోసారి స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలు ప్రస్తుత కలెక్టర్‌ను ఉద్దేశించి కాదని.. గత ప్రభుత్వ హయాంలో కలెక్టర్లపై వ్యాఖ్యలు చేసినట్లు ఆయన వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో ఇద్దరు కలెక్టర్‌లకు పది సార్లు ఫోన్ చేసినా ఎత్తలేదు.. వాళ్ళని తిట్టాను.. తప్పేంటి. నేను తిట్టింది గత ప్రభుత్వంలో... ఇప్పుడు కాదు' అంటూ వివరణ ఇచ్చారు.అలాగే.. బీఆర్ఎస్ సోషల్ మీడియాపైనా జగ్గారెడ్డి ఫైర్ అయ్యారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ సోషల్ మీడియా దండుపాళ్యం ముఠాలాగా తయారైందంటూ విరుచుకుపడ్డారు. అధికారం కోల్పోవడంతో కేటీఆర్, హరీష్ రావుకు పిచ్చిపట్టిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా చర్యలతో కేటీఆర్, హరీష్ రావులు తిట్లు తింటున్నారన్నారు. అమెరికా, సింగపూర్‌ల నుంచి సోషల్ మీడియా నడపడం కాదని... దమ్ముంటే ధైర్యంగా ముందుకు రావాలన్నారు. సోషల్ మీడియా నడిపేది ఎవడో తెలిస్తే ఖైరతాబాద్ సెంటర్లో బట్టలిప్పి కొడతా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలపై పోరాడితే తప్పులేదని.. కానీ వ్యక్తిగత అంశాలపై బీఆర్ఎస్ సోషల్ మీడియా ట్రోల్ చేస్తోందన్నారు. సీఎం వ్యాఖ్యలు అననివి అన్నట్టుగా ప్రచారం చేస్తున్నారన్నారు. ఈరోజు వార్నింగ్ ఇస్తున్నా తేడా వస్తే తాట తీస్తా. రేవంత్ రెడ్డి, జగ్గారెడ్డి ఫైటర్స్.. బీఆర్ఎస్ నేతలు ఇలానే వ్యవహరిస్తే మా సోషల్ మీడియాను రంగంలోకి దింపుతాం. కేటీఆర్ డబుల్ లచ్చా. చిట్టి నాయుడు కాదు... రేవంత్ రెడ్డి గట్టి రెడ్డి. రేవంత్ రెడ్డి తన ఛాంబర్లో తొడగొడితే కేటీఆర్‌కు కాళ్ళు వణుకుతాయి. జగ్గారెడ్డి మాటే శాసనం అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తనకు కోపం వస్తే ఇలాగే ఉంటుందని అన్నారు.



## పోలీస్ అమరవీరుల ( ఫ్లాంగ్.డే) వారోత్సవాల సదర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించిన పోలీస్ కమిషనర్.సునీల్ దత్

### రక్తదానంతో ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలవుదాం.పోలీస్. కమిషనం






**ఖమ్మం తెలంగాణ సమాజం బ్యూరో అక్టోబర్26**

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ రక్తదానంతో ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలవుదామని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్ డే) సందర్భంగా సీటి ఆర్మ్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని రక్తదానం శిభిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పోలీస్ కమిషనర్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి 2సెకన్లకు ఎవరికో ఒకరికి రక్తం అవసరం ఉంటుందని, మీ రక్తం ఒకేసారి ఒకరికన్నా ఎక్కువ మందికి సహాయపడుతుందని అన్నారు. సకాలంలో రక్తం అందించలేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయ్యారని గుర్తు చేశారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని అన్నారు.అమరవీర జవానులను స్మరించుకుంటూ..అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా ఇటువంటి కార్యక్రమాల ద్వారా అన్నిటికంటే గొప్పదానమైన రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడాలని సూచించారు. రక్తదానం ఇవ్వడానికి వాలంటరీగా వచ్చిన పోలీసు బలగాలు,ఆటో డ్రైవర్ల, సామాన్య ప్రజలందరిని అభినందనలు తెలిపారు. శిబిరంలో పోలీసులతో పాటు స్థానిక యువత 100 మంది పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేయడానికి రావడం ఎంతో అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో భాగంగా ఆన్లైన్ వ్యాస రచన పోటీలు, ఆన్లైన్ ఒపెన్ హౌజ్, ర్యాలీలు, అమరవీరుల కుటుంబాల సభ్యుల సమస్యలు, సందేహాలు తెలుసుకోవడం మొదలగునవి నిర్వహిస్తున్నామన్నారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లను అందజేశారు.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, కుమారస్వామి, ఏసీపీలు రమణమూర్తి, శ్రీనివాసులు, మల్లయ్య, నర్సయ్య, సిఐలు రమేష్, ఉదయ్ కుమార్, బాలకృష్ణ, మోహన్ బాబు, ఆర్ ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్ , సాంబశివరావు, డాక్టర్ జితేంధర్, సంకల్పం తాలసేమియా స్వచ్ఛంద సంస్థ,ఆటో యునియన్ పాల్గొన్నారు.

## బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగే సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆవిర్భావ దినోత్సవాలను విజయవంతం చేయండి

**తెలంగాణ సమాజం ప్రతినిధి**



సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు మరియు అవగాహన సదస్సు కార్యక్రమం తారీకు 27-10-2024 ,ఆదివారం రోజున మధ్యాహ్నం 2 గంటలకు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో అనగా నేడు జరిగే సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలకు మరియు అవగాహన సదస్సు కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ సభ్యులు,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల వారీగా ఉన్న జిల్లాఇంచార్జీలు,జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జిలు అధ్యక్షులు, మండల అధ్యక్షులు, గ్రామాల వారీగా ఉన్న అన్ని కమిటీలు కచ్చితంగా హాజరై వారోత్సవ మరియు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ జాతీయ ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగేండ్ల వెంకటేష్ ముదిరాజ్ లు కోరారు.

## 26న పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక సమావేశం

**న్యూఢిల్లీ,అక్టోబర్26(తెలంగాణ సమాజం):**

భారత రాజ్యాంగ స్వీకరణ 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నవంబర్ 26న పార్లమెంట్ ఉభయ సభల ప్రత్యేక ఉమ్మడి సమావేశం జరిగే అవకాశం ఉందని శనివారం అధికారులు వెల్లడించారు. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ రజ్యాంగాన్ని ఆమోదించగా 1950 జనవరి 26న అది అమలులోకి వచ్చింది. సంవిధాన్ సభకు చెందిన సెంట్రల్ హాలులో లోక్‌సభ, రాజ్యసభ ఉమ్మడి సమావేశం నవంబర్ 26న జరిగే అవకాశం ఉంది. నవంబర్ 26వ తేదీని ఇదివరకు జాతీయ న్యాయ దినోత్సవంగా పాటించేవారు. రాజ్యాంగ విలువల గురించి ప్రజలను ప్రోత్సహించే ఉద్దేశంతో నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు

### ఆదర్శ పాఠశాల విద్యార్థుల ఎంపిక ప్రిన్సిపల్ జ్యోతి ఎఫ్సిబా

**( కులకచర్ల : తెలంగాణ సమాజం : అక్టోబర్ : 26)**

ముజాహిద్పూర్ ఆదర్శ పాఠశాల కు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి హెప్సిబా మరియు వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి తెలిపారు. అక్టోబర్ 25న శు క్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సెయింట్ జార్జ పాఠశాలలో నిర్వహించిన బాలుర అండర్ 14 వాలీబాల్ క్రీడలలో బృహదీశ్వర్, అభిరామ్ అనే విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి హెప్సిబా, వ్యాయామ ఉపాధ్యాయుల కృష్ణారెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.




# సినిమా వార్తలు

## ప్రపంచవ్యాప్తంగా
# 11,500 స్క్రీన్స్‌లో పుష్ప2

ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం 'పుష్ప: ది రూల్' సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. విడుదల రోజే ఈ సినిమా రికార్డులు సృష్టించనుంది. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా 11,500 స్క్రీన్స్ లో విడుదల చేయనున్నారు. తాజాగా ఈ విషయానికన మేకర్స్ వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా ఆరు భాషల్లో 11,500 స్క్రీన్స్ లో దీన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేసేందుకు భారీగా ప్లాన్ చేస్తున్నట్లు చెప్పారు. ఇండియాలో 6,500.. ఓవర్సీస్‌లో 5000 స్క్రీన్స్ లో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఇప్పటివరకు ఏ ఇండియన్ సినిమా ఈ స్థాయిలో విడుదల కాలేదని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దీంతో బిగ్గెస్ట్ రిలీజ్ ఇండియన్ సినిమాగా 'పుష్ప2' రికార్డు సృష్టించనుండడం ఖాయమేనని అంటున్నారు. ఈ చిత్రం కలెక్షన్లలోనూ సరికొత్త రికార్డులు తన ఖాతాలో వేసుకుంటుందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. దీంతో ఫ్యాన్ ఆనందంలో మునిగి తేలుతున్నారు. అల్లు అర్జున్ సరసన రష్మిక మందన్నా నటిస్తున్న ఈ చిత్రంలో ఫహద్ ఫాజిల్, సునీల్, అనసూయ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఈ సినిమాను నవీన్ ఎర్నేని, రవి శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.









## సుజిత్ బర్త్‌డే..
# పవన్ కళ్యాణ్
## 'ఓజీ' నుంచి స్పెషల్ వీడియో

రన్ రాజా రన్, సాహెూ చిత్రాలతో స్టార్ దర్శకుడిగా పేరు తెచ్చుకున్నాడు సుజిత్ సైన్. ఇతడి దర్శకత్వంలో పవన్ (%ఖుఖుఅ ఖుశ్రీఖుఅ%) నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ' (ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్). జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ఇటీవలే మళ్లీ షూటింగ్ ప్రారంభించింది. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా అభిమానులను అలరించాయి. ఇదిలావుంటే నేడు సుజీత్ పుట్టినరోజు. ఈ సందర్భంగా అతడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. ఓజీ నుంచి స్పెషల్ వీడియోను పంచుకుంది డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఈ వీడియోను మీరు చూసేయండి.%ూణఎజు=ుxూజువీజుచీ%ప్రస్తుతం ఈ చిత్రం హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో షూటింగ్ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఇక ఈ సినిమాలో విలన్ పాత్రల్లో నటిస్తున్న బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ఒమీ భావు అనే గ్యాంగ్‌స్టర్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ సినిమాలో పవన్‌కు జోడీగా ప్రియాంక అరుళ్ మోహన్ నటిస్తుంది. అర్జున్ దాస్, శ్రియా రెడ్డిలు కీలకపాత్రలు పోషిస్తున్నారు.

# సాయి ధరమ్ తేజ కేరీర్‌లో బిగ్ ప్రాజెక్టు

విరూపాక్ష వంటి బ్లాక్‌బస్టర్ చిత్రం తర్వాత మెగా సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ నటిస్తోన్న కొత్త చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతున్న విషయం తెలిసిందే. రోహిత్ కెపి దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమాను హనుమాన్ వంటి భారీ చిత్రాన్ని అందించిన నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమా.. ప్రపంచ రికార్డులను బద్దలుకొట్టిన ఓ హాలీవుడ్ సినిమా రీమేక్ అని తెలుస్తోంది. ఇంతకీ ఆ మూవీ ఏంటి.. తేజ్ ఏమన్నాడంటే.. ప్రముఖ హాలీవుడ్ దర్శకుడు 'జాక్ సిండర్' దర్శకత్వం వహించిన సినిమా '300'. యుద్ధం నేపథ్యంలో యుద్ధవీరుల సాహసాల కథ ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమా ప్రపంచ సినిమా చరిత్రలో సరికొత్త అధ్యాయం. 2006లో రిలీజైన ఈ సినిమాని ఇండియాలోని అన్ని భాషల్లో ఫ్రీమేక్ చేశారు. తాజాగా తెరకెక్కనున్న సాయి ధరమ్ తేజ్ సినిమా కూడా అదే అని వార్తల్లొచ్చాయి. దీనిపై హీరో తేజ్ స్పందిస్తూ.. 300 సినిమా నుండి ఇన్‌స్పైర్ చెందే ఈ సినిమాని రూపొందిస్తున్నామన్నారు. తేజ్ కెరీర్‌లోనే ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమాని 120-130 కోట్ల భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నట్లు సమాచారం.




# 'రణమండల'.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నుంచి మరో క్రేజీ మూవీ

తెలుగు సినీ పరిశ్రమలో ప్రస్తుతం ఎక్కువగా వినిపిస్తున్న బ్యానర్ పేరు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ (%ూవశీజూశ్రీవ వీవఎఖు ఖీఝషీశీతీఎ%). హిట్టు, ఫ్లాప్ అనేది తేడా లేకుండా వరుసగా భారీ బడ్జెట్ చిత్రాలనే కాకుండా కంటెంట్ బేస్డ్ సినిమాలను రూపొందిస్తూ ప్రత్యేకమైన పేరును సంపాదించుకుంటోంది. ప్రొడ్యూసర్ %ు+% విశ్వ ప్రసాద్ (%ఎఅంప్త్రఖు ూతీఖుఖుఎ%) తన టేస్ట్‌కు తగ్గట్టుగా అన్ని ఒక్క జానర్‌కే పరిమితం కాకుండా వివిధ రకాల జానర్లలో అద్భుతమైన ప్రాజెక్టులను నిర్మిస్తున్నారు. ఇప్పటికే రాజాసాబ్, జీ2తో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ బ్యానర్ తాజాగా మరో క్రేజీ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసింది.%పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న మరో భారీ బడ్జెట్ చిత్రం 'రణమండల' (%=ఖుఅఖుఝఖుఅఖుశ్రీఖు%). ఈ సినిమా టైటిల్‌తో పాటు మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ పోస్టర్ చూస్తుంటే హనుమంతుడి కథతో మైథాలాజికల్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ సినిమాలో నటులు, దర్శకుడు సంబంధించి త్వరలోనే వివరాలను వెల్లడించనున్నట్లు పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ప్రకటించింది.